

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 10 డిసెంబర్ 2025




# మోస్ట్ వాంటెడ్ నిందితుడి అరెస్టు



**నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ**

**అత్యాచారాలు, హత్యలలో నిందితుడుగా ఉన్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ను పట్టుకున్న పోలీసులు**

**ఉమ్మడి రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నిందితుడి అరెస్ట్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో అత్యాచారాలు హత్యాయత్నాలతో పాటు డ్రగ్స్ అక్రమరవాణా వ్యాపారంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్‌ను గుడిపాలపోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. తమిళనాడు రాష్ట్రంలో భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసిన మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్‌కు సంబంధించి డిఎస్పి సాయినాథ్ వివరాలను వెల్లడించారు. యువతులను టార్గెట్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేసి బలవంతపు అవహరణ చేసి లైంగికదాడులకు పాల్పడేవాడన్నారు. పెప్పర్ స్ప్రే ఇనుపరాడ్


మిగతా 8లో




# తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి**

**తిరుపతి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి–సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్‌గా కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమన్న జెండాఊపి ప్రారంభించారు. భారత ప్రభుత్వంలోని రైల్వే, జలశక్తిశాఖ సహాయ మంత్రి వి.సోమన్న మంగళవారం ఉదయం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా తిరుపతి–సాయినగర్ షిర్డీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును రాజ్యసభ సభ్యుడు ఎం.రఘునాథ్ రెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తితో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్లుభవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల భక్తులకు ఒక చారిత్రాత్మక రోజన్నారు. తిరుపతి, షిర్డీలు ఇప్పుడు నెల్లూరు, గుంటూరు, సికింద్రాబాద్, బీదర్, మన్మాడ్ వంటి ముఖ్యమైన ప్రదేశాలలో 31స్టాపులతో ప్రత్యక్ష రైలు ద్వారా అనుసంధానించబడి ఉన్నాయన్నారు. ఈ సేవ తీర్థయాత్ర


మిగతా 8లో





5 లో


## టీటీడీ సేవలపై భక్తుల నుండి విస్తృతంగా అభిప్రాయాల సేకరణ

టీటీడీ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి భక్తుల నుండి విలువైన అభిప్రాయాన్ని సేకరించేందుకు వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేలను టీటీడీ ప్రారంభించింది. రాష్ట్రంలోని ఆలయాల్లో భక్తులకు అందిస్తున్న సేవలపై ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు టీటీడీ ఐవీఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది. తిరుమల, మేజర్‌న్యూస్



## కీచక అధ్యాపకులు అరెస్ట్ : డీఎస్పీ


వివరాలు 2లో






కీచక అధ్యాపకులు

# కళత్తూరులో కలెక్టర్ పర్యటన

**కలెక్టర్ వెంట ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డితో పాటు జిల్లా, మండల అధికారులు**

**కళత్తూరులో ఒక్కో భాదిత కుటుంబానికి రూ.10వేలు సహాయక చెక్కులు పంపిణీ**

**ప్రజలకు, గ్రామానికి ఏమి కావాలో ప్రత్యక్షంగా తెలుసుకున్న కలెక్టర్ వెంకటేశ్వర్**



**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** రాయలచెరువు తెగిన ఘటనలో సర్వం కోల్పోయిన కళత్తూరు గ్రామ వరద భాధిత కుటుంబాలకు రూ.10వేలు వంతున మంజూరైన చెక్కులను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పంపిణీ చేసారు. ఈమేరకు మంగళవారం కలెక్టర్‌తో పాటు, సత్యవేడు పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఎమ్మెల్యే కోనేటి అధిమూలం ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి, పలు శాఖల జిల్లా, మండల అధికారులు కళత్తూరులో పర్యటించి భాదిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ రజితాగోవర్ధన్ అధ్యక్ష్యతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఎమ్మెల్యే, కలెక్టర్ అక్కడి భాధితులతొ మమే కమై వారికి కల్పించాల్సిన వసతులపై సమీక్షించారు. కలెక్టర్ స్థానిక భాధితులు, యువకుల నుండి పలు వినతులను స్వీకరించి


మిగతా 8లో


# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీలకు సుఖ ప్రసవాల జరగాలి**

**ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో నిఘాతో పాటు అవగాహన సదస్సులు నిర్వహించాలి: కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** లింగనిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు పిసి పిఎన్‌డిటి చట్టం కింద జిల్లా స్థాయి బహుళ సభ్యుల అప్రూవింగ్ అథారిటీ, సలహాలపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వాసుపత్రులలో ఎక్కువ శాతం కాన్పులు జరగాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమని అటువంటి సెంటర్లను సీజ్ చేయాలన్నారు. అలాగే సమాజంలో స్త్రీ,




పురుషులు ఇరువురు సమానమేనని, నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోను తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లోనూ స్త్రీలు మగవారితో సమానంగా ముందుకు సాగుతున్నారన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో


మిగతా 2లో

## కీచక అధ్యాపకులను అరెస్ట్ : డీఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న ఒడిశాకు చెందిన 27ఏళ్ల వయస్సు గల విద్యార్థినిపై అధ్యాపకులు లైంగికంగా దాడి చేసి వేదించినట్లు ఫిర్యాదు అందిందని డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ బాధిత విద్యార్థి ఈ ఏడాది జూన్‌లో వర్సిటీలో బీఈడీలో చేరిందని, అదే వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మణ్ కుమార్ తన పదవిని దుర్వినియోగం చేస్తూ విద్యారినిని పలు విధాలుగా ప్రలోభపెట్టి లైంగికంగా ఆఫీసు గదిలో వేదించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటన సమయంలో అదే విభాగంలో పనిచేస్తున్న మరో అధ్యాపకుడు డాక్టర్ ఏ శేఖర్ రెడ్డి సెల్ఫోన్లో వీడియోలు తీసి సోషల్ మీడియాలో విడుదల చేస్తామని బెదిరించి శారీరకంగా మానసికంగా వేధించారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటనపై నేషనల్ సంస్కృత యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బాధిరాలి స్వగ్రామానికి పోలీసలు బృందం వెళ్లి విచారించి ఆమె వాంగ్మూలం నమోదు చేశామని తెలిపారు. ఘటనా స్థలం పరిశీలన, సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, బాధితురాలి వివరణ ఆధారంగా కేసులో అదనంగా సెక్షన్లు 63, 88లను చేర్చి అధ్యాపకులు డాక్టర్ లక్ష్మణ్ కుమార్, డాక్టర్ శేఖర్ రెడ్డి లను మంగళవారం సాయంత్రం 6గంటలకు అరెస్ట్ చేశామని తెలిపారు.


కీచక అధ్యాపకులు

## గిరిజన మహిళను మోసగించిన వారిపై అట్రాసిటి కేసు నమోదు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నకిలీ పత్రాలు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకుని గిరిజన మహిళను మోసం చేసిన ఓ మహిళా పోలీసు, వారి కుటుంబ సభ్యులపై చిల్లకూరు పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గూడూరు పురపాలక సంఘం పరిధిలోని చిల్లకూరు కృష్ణాపురం గిరిజన కాలనీకి చెందిన కొమరగిరి సీతారామమ్మ అనే గిరిజన మహిళను అదే గ్రామానికి చెందిన ఓ మహిళా పోలీసు, వారి కుటుంబ సభ్యులు నకిలీ పత్రాలు సృష్టించి, బెదిరించి ఇళ్ళు స్వాధీనం చేసుకున్నారన్న ఆరోపణలతో చిల్లకూరు పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.ఈ కేసు విషయమై మంగళవారం గూడూరు డీఎస్పీ గీతాకుమారి కృష్ణాపురం గిరిజన కాలనీలో విచారణ చేపట్టారు.బాధితురాలితో పాటు స్థానికంగా ఉన్న గిరిజన కాలనీవాసులను విచారించారు.చిల్లకూరు పోలీసుల వివరాల మేరకు కృష్ణాపురం గిరిజనకాలనీకి చెందిన గిరిజన మహిళ కొమరగిరి సీతారామమ్మ గత సంవత్సరం మనవరాలు అనారోగ్య పరిస్థితులలో ఉన్నందున వైద్యం కోసం అదే ప్రాంతంలో ఉండిన బెల్లంకొండ ధనలక్ష్మి ఆమె కుమార్తె,సచివాలయ మహిళా పోలీస్ బెల్లంకొండ సౌమ్య వద్ద 50 వేల రూపాయలు అప్పుగా తీసుకుందనీ, సీతారామమ్మ నిరక్ష్య రాశ్యతను ఆసరాగా చేసుకుని వారు ఆడుమానం కోసం అని చెప్పి నకిలీ పత్రాలు సృష్టించి తన ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించికున్నారని అంతేకాకుండా .ఇంటిపన్ను కూడా తన పేరు పై లేకుండా మున్సిపల్, తహసీల్దార్,సచివాలయ అధికారులను మోసగించి మార్పు చేయించినట్లు సీతారామమ్మ చిల్లకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆ ఫిర్యాదు మేరకు మేరకు ప్రాధమిక విచారణ చేపట్టి సాక్ష్యాలను పరిశీలించిన డీఎస్పీ ఆదేశాలతో చిల్లకూరు పోలీసులు బెల్లంకొండ ధనలక్ష్మి ఆమె కుమార్తె,సచివాలయ మహిళా పోలీస్ బెల్లంకొండ సౌమ్య, వలిపి సౌజన్య, దామోదర్ లపై పలు సెక్షన్ లతో కేసు నమోదు చేశారు. డీఎస్పీ వెంట చిన్నకూరు పోలీసులు, వీఆర్ఓ రమణయ్య ఉన్నారు.

## రేపటి నుంచి జనవాణి పున'ప్రారంభం ఎమ్మెల్యేకి నేరుగా ప్రజల సమస్యలు చెప్పుకోవచ్చు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పున'ప్రారంభించనున్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే నేరుగా స్వీకరించనున్నారు. మధ్యాహ్నం వరకు అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించనున్నారు. జనవాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. జనసేన నాయకులు తమతమ డివిజన్లలో ప్రజల సమస్యలు తెలుసుకుని జనవాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు.

## ఎస్పీడబ్ల్యు కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినుల శ్రమదానం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని హోంసైన్స్ విభాగానికి చెందిన ఎన్.ఎస్.ఎస్ యూనిట్ – 17 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.శాంతి శ్రీ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు చంద్రగిరి మండలం, శానంబట్ల గ్రామం లో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం గ్రామంలో ఉన్న వ్యర్థపదార్థాలను, ప్లాస్టిక్ పదార్థాలను, ఇతర చెత్తను తొలగించారు. ఆ తరువాత కళాజాత కళాకారులుచే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఉద్దేశించి శానంబట్ల గ్రామ ప్రజలకు బహిరంగ మల విసర్జన, ప్లాస్టిక్ ను నిషేధించడం, అంటువ్యాధుల నుండి సంరక్షణ మొదలగు వాటిగురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. హరిత, ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొ న్నారు.




## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)



గర్భస్రావానికి సిద్ధ పడుతున్నారని ఇది చాలా బాధాకరం అని, ఇటువంటి సంఘటనలు రూపు మాపడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకు వచ్చి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో డేకాయ్ ఆపరేషన్లు పటిష్టంగా అమలు పరిచి, జిల్లాలో స్త్రీ నిష్పత్తిని గణనీయంగా పెంచుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రవేటు 78 స్కానింగు సెంటర్లలో ఏప్పటికప్పుడు అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి పూర్తిస్థాయిలో నివేదికలను అందించాలన్నారు. అలాగే రిజిస్టర్లు, రికార్డులు, ఓపెన్ నిర్వహణ తాలూకా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, కంప్యూటర్ డేటాను కూడా పరిశీలన చేయాలన్నారు. ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నా సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అటువంటి స్కానింగు సెంటర్లపై అధికారుల బృందంతో వెళ్ళి విచారణ చేసి రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి,జరిమానా వేసి జైలుశిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా గర్భిణీలకు సుఖప్రసవాల జరగాలన్నారు. శస్త్ర చికిత్సలు ఎక్కువగా జరగకుండా చూడవలసిన బాధ్యత డాక్టర్లపై ఉన్నదన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సుఖప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే అబార్షన్స్ ప్రైవేట్, గవర్నమెంట్ నందు జరిగే వాటిని ఏఎన్ఎం, ఆశ వారిగా ప్రోగ్రాం అధికారులతో ప్రతి కేసును ప్రశ్నావళితో వెరిఫై చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలన్నారు. ఆర్ఎంపి డాక్టర్లు చట్ట నిబంధనల ప్రకారం గుర్తింపు లేనిచో అట్టి వాటిని మూసి వేసేలాచర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రోగ్రాం అధికారులను నియమించి అబాషన్స్ కేసులు అన్నింటిని వెరిఫై చేసి వాటి యొక్క కారణాలను నివేదిక ద్వారా తెలుపాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బందితో కలసి పిహెచ్ సి పరిధిలో జరిగే అబార్షన్ పై నిఘ ఉంచి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో పిసి పిఎన్‌డిటి చట్టమును పటిష్టంగా అమలు చేయుట కొరకు న్యాయ శాఖ, పోలీసు శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పిసి పిఎన్.డిటి చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి ప్రజలకు చట్టంలోని శిక్షలు, జరిమానాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డిటి సుధారాణి, డా.వెంకట ప్రసాద్, డా.హనుమంతరావు, డా.ప్రవీణ్, డా.అనిల్ కుమార్, డా.అనూష, డా.లత, డా.ఉషశ్రీ, ఇంద్రాణి, మహేష్ సిఐ, రామకృష్ణ పబ్లిక్ ప్రాసిక్యూటర్, శేషాద్రి పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్ డ్రైవర్ల దీక్ష... బీజేపీ, ఆటో యూనియన్ మద్దతు

**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరును ప్రత్యేక జిల్లా చేయాలి కాని పక్షంలో నెల్లూరులో విలీనం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారం 3వ రోజుకు చేరుకున్నాయి. 3వ రోజు దీక్షలో గూడూరు పట్టణ ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల బస్సు డ్రైవర్లు దీక్షలో కూర్చున్నారు. బీజేపీ నాయకులు దీక్షకు మద్దతు తెలిపారు. జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి, కో కన్వీనర్ సీహెచ్ ప్రభాకర్ జేఏసీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. జేఏసీ సాంస్కృతిక విభాగం కన్వీనర్, కో కన్వీనర్లు విజయ్ కుమార్, క్రాంతి కుమార్ పాటలు పాడి అలరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు మాట్లాడుతూ జేఏసీ రిలే దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. జేఏసీతో కలిసి ఈ న్యాయమైన పోరాటంలో భాగస్వాములు అవుతామన్నారు. గూడూరును జిల్లా చేయాలి కానిపక్షంలో నెల్లూరులో కలపాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించనట్లు తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాదిరిగా జంట నగరాలుగా ఉన్న గూడూరు నెల్లూరును గత పాలకులు విడగొట్టారన్నారు. ఈ నెల 14న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు తిరుపతికు రానున్నారని ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లుతామన్నారు. జేఏసీకి మద్దతు తెలిపిన వారిలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు గిరిధర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కోటా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అరికట్ల బాలకృష్ణం నాయుడు, పట్టణాధ్యక్షులు కె. దయాకర్, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, ఆటో యూనియన్ నాయకులు, బస్ డ్రైవర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు జమాలుల్లా, బాబు మోహన్ దాస్, నాగేశ్వరావు, వెంకటయ్య పాల్గొన్నారు.



## గ్రామీణ రహదారులకు ఎపిఆర్ఆర్ఎస్‌పి పథకం కింద నిధులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధికి 10 కోట్ల 27 లక్షల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీ రాజ్ మినిస్టర్ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యులు మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వం నుండి పలు రోడ్లు దెబ్బతిని ప్రజలు రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్త్నింగ్ ప్రాజెక్ట్ పథకం కింద వాకాడు, కోట, చిట్టమూరు మరియు గూడూరు మండలాలో 9 రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారన్నారు. గూడూరు మండలంలో రోడ్–పోటుపాలెం రోడ్ కు రూ.2 కోట్ల 13 లక్షలు కోట మండలం గూడూరు తూపిలిపాలెం రోడ్ – దొరువుకట్ట, రోడ్ వయా అల్లంపాడుకు రూ. 2 కోట్ల 61 లక్షలు గోవిందపల్లి రోడ్ – దొరువుకట్ట – రూ.81 లక్షలు, వీరారెడ్డి సత్రం – తిమ్మానాయుడు పాలెం వయా వెంకన్నపాలెం – రూ.42 లక్షలు, రోడ్ – వంజీవాక– రూ.39 లక్షలు, వాకాడు మండలంలో రోడ్ – దుగ్గవరం రోడ్ వయా కోడివాక – రూ.1 కోటి 53 లక్షలు చిట్టమూరు మండలంలో ఆలేటిపాడు – వాకాడు –చిట్టమూరు రోడ్ – రూ.90 లక్షలు, రోడ్ – ఆలేటిపాడు– రూ.72 లక్షలు, గునపాటి పాలెం – పెళ్లకూరు – రూ.76 లక్షలు, నియోజకవర్గం అభివృద్ధి కొరకు 10 కోట్ల 27 లక్షల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



## జమీన్ కొత్తపాలెం పంచాయతీ నుంచి తూపిలిపాలెంను వేరు చేయండి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని జమీన్ కొత్తపాలెం గ్రామ పంచాయతీలోని తూపిలి పాలెం గ్రామాన్ని పరిపాలన సౌలభ్యం కొరకు వేరు చేయమని కోరుతూ వాకాడు మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్‌ను, ఎంపీడీవో సాయి ప్రసాద్‌ను తూపిలిపాలెం గ్రామ కాపులు, మాజీ సర్పంచ్, తిరుపతి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## నగరంలో విద్యార్థినులకు భద్రత కల్పించరా..!



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికనగరంలో అరాచకాలు స్రుతిమించాయని, నగరంలో విద్యార్థినులకు భద్రత లేకుండాపోయిందని వైఎస్సాఆర్సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగిన ఘటన మరువక ముందే ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల్లో చదువుతన్న మైనర్ బాలికపై ర్యాపిడో ఆటోడ్రైవర్ అత్యాచారానికి పాల్పడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు సర్కార్ పాలనలో విద్యార్థినులకు కనీసం భద్రత ఇవ్వలేకపోవడం దారుణమన్నారు. ర్యాపిడో ఆటోడ్రైవర్ సాయికుమార్‌పై ఫోక్సో కేసునమోదు చేయడంతో పాటు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలికను మభ్యపెట్టి అరాచకానికి దిగిన డ్రైవర్ లాంటి మానవ మృగాలు ఎంతో మంది తిరుపతిలో ఉన్నారని వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

## గూడూరును జిల్లాగా ఏర్పాటు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజాభిష్టం మేరకు గూడూరును జిల్లాగా ప్రకటించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం బిజెపిఆధ్వర్యంలో గూడూరు ఆర్టీఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఏఓ శిరీషకు గూడూరును జిల్లాకేంద్రంగా చేయడం లేదా గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని వినతి పత్రాన్ని అందజేశారు. పనబాక కోటేశ్వర రావు, గిరిధర రెడ్డిలు మాట్లాడుతూ 2022లో గత వైసీపీ ప్రభుత్వంలో గూడూరు నియోజక వర్గ ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా అస్తవ్యస్తంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపారని దీని వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. గూడూరు నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించు కొని మహిళల ముఖాముఖిలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతానని హామీఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగ స్వామ్యంగా ఉన్న మేము ప్రజల పక్షానే గూడూరును జిల్లా కేంద్రం చేయాలని కానిపక్షంలో నెల్లూరు జిల్లాలో కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్‌నాయకులు కోటారెడ్డి, గూడూరుఅర్బన్ మండలబిజెపి అధ్యక్షులు కే.దయాకర్, జిల్లాకార్యవర్గ సభ్యులు బాలకృష్ణనాయుడు, ప్రధాన కార్యదర్శులు బాలకృష్ణ గౌడ్, రవీంద్ర, కోశాధికారి నిరంజన్, ఓబీసీ మూర్చ నాయకులు సురేష్, నాయకులు శివకుమార్, ఎస్సీ నాయకులు మధుసూదన్ పాల్గొన్నారు.



## అందరికీ వసతి సౌకర్యం కల్పించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలల్లో సీట్లు పొందిన ఎంతోమంది విద్యార్థినలు హాస్టల్ సీట్లు దక్కపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణం అందరికి వసతి కల్పించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాల ఎదట సీట్లు పొందిన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. వారు మట్లాడుతూ రాయల సీమలోని పలు జిల్లాల నుంచి పద్మావతి కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులు హాస్టల్ సీట్లు దక్కక పోవడంతో నరకం అనుభవిస్తున్నారన్నారు. హాస్టల్ భవనాలు ఖాలీగా ఉన్నా టీటీడీ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. తక్షణం కళాశాల్లో సీట్లు పొందిన ప్రతి విద్యార్థినికి హాస్టల్‌వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షలు ప్రేమ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, ఎన్ఎల్ఎఎస్ రాష్ట్ర అధ్యక్షలు సుందరరాజు, ఎన్ఎస్ఈయూఐ శివబాలాజీ, ఓబిసి విద్యార్థి సంక్షేమం సంఘం రాయలసీమ అధ్యక్షులు విజయ్ ఉత్తరాది పాల్గొన్నారు.



## నూతన బీటెక్ కోర్సు అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీలో కీలకమైన ఖనిజాల లభ్యత ఎక్కువగా ఉందని, క్రిటికల్‌మినరల్స్ టెక్నాలజీతో నూతన బీటెక్ కోర్సులు ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని ఎస్వీయూ వీసీ నర్సింగరావు అభిప్రాయపడ్డారు. మంగళవారం హైదరాబాద్ ఐఐటీ వేధికగా జరిగిన ఐఐఎం ఏటీఎం–2025 అనే సదస్సులో భాగంగా అడ్వాన్స్ మెటీరియల్స్ క్రిటికల్‌మినరల్స్ అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సర్యూట్లపై పాఠ్యాంశాల విషయంలో రూప కల్పనలో సహకరించాలని విద్యాసంస్థలను ఆహ్వానించారు. భారతదేశ వ్యూహాత్మక ఖనిజాల పర్యావరణ వ్యవస్థకు దోహదపడాలని పరిశోధకులకు, సంస్థలకు పిలుపునిచ్చారు.

## సమస్యలపై సత్వర పరిష్కారం-ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారాలను చేపట్టడానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రధాన ఉద్దేశం అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వీఎం. థామస్ అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండలం కురివి కుప్పం గ్రామంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులును ఆదేశించారు అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం తహసిల్దారు బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, కురివి కుప్పం గ్రామ కమిటీ అధ్యక్షుడు నాదమును రెడ్డి, సర్పంచ్ అబ్బులు రెడ్డి, టిడిపి నాయకులు దేవరాజు నాయుడు, రాజశేఖర్ వర్మ, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, వెంకటరమణారెడ్డి, మనోహర్ నాయుడు, రవి, లోకనాథ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోట క్రాస్ రోడ్డు వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ నిధులు మంజూరు

**కోట, మేజర్‌న్యూస్:** కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు ప్రధాన అనుసంధాన కేంద్రంగా ఉన్న కోట క్రాస్ రోడ్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి రూ.5 లక్షల తన కోటా కింద నిధులు మంజూరు చేశారు. గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా బస్‌షెల్టర్‌ను తొలగించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. తొలగించిన బస్ షెల్టర్ తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు మీదే నిలబడి గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి దుస్థితి, మూడు మండలాలకు వెళ్లే కూడలి కావడంతో ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుందని సమస్య తీవ్రతను స్థానిక ప్రజలు, నాయకుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళి బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తికి విజ్ఞప్తి చేశారు. దీనిపై తిరుపతి ఎంపీ వెంటనే స్పందించారు. ఈ మేరకు నిధులు కేటాయిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి. బస్ షెల్టర్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఎంపీ గురుమూర్తి సంబంధిత అధికారులకు ఆదేశించారు.



## మినీ గురుకులంలో చిన్నారులకు పుట్టిన రోజు



**గూడూరు, మేజర్‌న్యూస్:** మినీ గురుకుల పాఠశాలలో మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో చిన్నారులకు పుట్టినరోజు పండగ నిర్వహించారు. మంగళవారం పాఠశాలలో సామూహిక జన్మదినాలను 9 మంది విద్యార్థినులచే భారీ కేక్‌ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. మయూరి శ్యామ్‌యాదవ్ మాట్లాడుతూ మీరు బాగా చదవాలంటే ముందుగా మీరందరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా మీకు నచ్చిన క్రీడలను ఎంచుకొని ఆడాలని దానితో పాటు ప్రతినిత్యం ధ్యానం, వ్యాయామం, యోగా అవలంబించాలని అప్పుడే మీరు చదివింది జ్ఞాపకం ఉంటుందన్నారు. శారీర దారుఢ్యం కలుగుతాదని తెలిపారు. హెడ్మాస్టర్ కెవి.రజిని కుమారి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థునులు పాల్గొన్నారు.

## చిట్టేడు వద్ద రోడ్డు ప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ గీతా కుమారి

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టేడు వద్ద జీవీఆర్ ఫ్యాక్టరీ సమీపంలో గూడూరు – దుగరాజపట్నం రహదారిపై ఆటో, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. డీఎస్పీ గీతా కుమారి, వాకాడు సీఐ హుస్సేన్ భాషా, ఎస్సై పవన్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు కోట మండలం గూడలి గ్రామానికి చెందిన లావణ్యగా గుర్తించారు. గూడలి గ్రామానికి చెందిన భార్యాభర్తలు లావణ్య, మల్లికార్జున కోట నుంచి గూడూరుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదే సమయంలో గూడూరు నుంచి కోట వైపు వస్తున్న ఆటో చిట్టేడు వద్ద ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భార్య లావణ్య అక్కడికక్కడే మృతి చెందగా భర్త మల్లికార్జునకి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడ్డ ఆటో డ్రైవర్ అబ్బాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.





# కీలక విషయాలు వెల్లడించిన బాధితురాలు

- ఎస్‌ఎస్‌ఈయూలో లైంగిక వేధింపుల కేసులో ముందడుగు - ఒడిశాలో బాధితురాలని విచారించిన తిరుపతి పోలీసుల బృందం
- అధ్యాపకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో ఇటీవల సంచలనం సృష్టించిన లైంగిక వేధింపుల కేసులో మరో ముందడుగు పడింది. బాధితురాలు స్వరాష్ట్రం ఒడిశాకు తిరుపతి పోలీసుల బృందం మంగళవారం చేరుకుంది. ఒడిశా జార్సుగ్డాలో బాధితురాలిని మహిళా ఎస్పై ఆధ్వర్యంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టి వివరాలను సేకరించారు. యువతి స్టేట్మెంట్ ను వీడియో రికార్డింగ్ చేసి భద్రపరిచారు. ఇప్పటికే ఈ కేసు విషయంపై తిరుపతి ఎంపీ గురుమూర్తి పార్లమెంట్ వేదికగా ప్రస్తావించడంతో ఇటు పోలీసులు, అటు వర్సిటీ అధికారులలో కదలిక మొదలైనట్లు తెలుస్తోంది.

**కీలక విషయాలను వెల్లడించిన బాధితురాలు**

తమ స్వగ్రామంలో బాధితురాలిని విచారించిన తిరుపతి పోలీసులకు ఆమె కీలక విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్ తనను పలు మార్లు లైగింకంగా వేధించారని, మరో అధ్యాపకుడు శేఖర్ రెడ్డి తాము ఏకంతంగా గడిపిన వీడియోలు తీశారని, అతని వద్ద అన్ని విషయాలు ఉన్నాయని, లక్షణ్ కుమార్ పలు మార్లు బెదిరింపులకు దిగారని తెలిపినట్లు సమాచారం. అలాగే అధ్యాపకుడు శేఖర్ రెడ్డి తనతో ఎప్పుడూ మాట్లాడలేదని వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.



**బాధితురాలి స్టేట్ మెంట్ ఆధారంగా అధ్యాపకుల అరెస్ట్**

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరిగిన లైంగిక వేధింపుల కేసు విషయంలో బాధితురాలి స్టేట్మెంట్ ఆధారంగా తిరుపతి పోలీసులు అధ్యాపకులు లక్ష్మణ్ కుమార్, శేఖర్ రెడ్డి లను మంగళవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం ఈస్ట్ పోలీసులు డీఎస్పీ కార్యాలయానికి తరలించారు. విచారణ అనంతరం అధ్యాపకులకు వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపచనున్నట్లు సమాచారం.



## నేటినుండి జనవాణి పునఃప్రారంభం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ నిర్వ హిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేడు (సోమవారం) పునఃప్రారంభించనున్నారు. గురువారం ఉదయం తన కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యల అర్జీలను ఎమ్మెల్యే నేరుగా స్వీకరించనున్నారు. మధ్యాహ్నం వరకు అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించనున్నారు. జనవాణిలో వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. జనసేన నాయకులు తమ తమ డివిజన్లలో ప్రజల సమస్యలు తెలుసు కుని జనవాణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.



## అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రఘుచంద్ర గుప్తా

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని లక్కనపల్లి అంగన్వాడీ సెంటర్ ను టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి రఘుచంద్ర గుప్తా ఆకస్మాతుగా తనిఖీ చేసారు. అక్కడి పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించాడు. పిల్లలకు పౌష్టిక ఆహారం, ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాటు భోజనం రుచి చూసారు. తరువాత గ్రామ సచివాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉలవలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, పంపిణీ చేసారు. రామనపల్లె గ్రామంలో మరుగు నీటి కాలువలు పరిశీలించి, వీటిని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు



## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. మంగళవారం ఉదయం పలమనేరు రోడ్డులో దర్గా సర్కిల్ నుంచి ఇరువారం వరకు జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కణ్ణన్ కళాశాల వద్ద జరుగుతున్న ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. ఇరువారం ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా జరుగుతున్న విస్తరణ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



## నగరి రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నగరి, మేజర్ న్యూస్:** ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీ కొనడంతో జరి గిన ఈ ప్రమాదంలో ముగ్గురు చనిపోగా మరో ముగ్గురు గాయప డ్డారు. ఈ సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి ప్రమాదం జరిగిన విధానాన్ని ఆరా తీశారు. పోలీసు అధికారులకు మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని, అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు. అనంతరం నగరి అర్బన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించారు. పోలీస్ స్టేషన్, పరిసర ప్రాంతాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎస్పీ పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.మహిళా పోలీసుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ లపై జరిగే అఘాయిత్యాలు, అనర్థాలపై తెలియజేయాలి. అమ్మాయిలను మోసగించడం, వేధించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో నమోదైన హత్యకేసులకు గల కారణాలపై అధ్యయనం చేసి నియంత్రణకు కృషి చేయాలి. కీలక హత్య కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి ఛార్జిషీట్లు గౌరవ కోర్టులకు సమర్పించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నియంత్రణ చర్యలు చేపట్టాలి.హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్. పి.సి తదితర కేసుల రికార్డ్స్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన, కేసుల్లో వృత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిర్దేశిత కాల వ్యవధిలో కోర్ట్ లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్థవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చెయ్యాలని సూచించారు.సివిల్, భూ తగాదాలు, పాత గొడవల్లోని, నాటు సారా అమ్ముతున్నారని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరి సబ్-డివిజన్ డి.ఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్, నగరి అర్బన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, సిబ్బంది పాల్గొన్నారు.






## నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరణ : డీఈఓ

- నేటి నుంచి టెట్ పరీక్షలు...
జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రాలు
- హాజరుకాన్ను 15,021మంది అభ్యర్థులు
సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్-2025) అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నుంచి ఈనెల 21వ తేదీ వరకు జరగనున్న పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5గంటల వరకు రెండు సెషన్లలో జరగున్న పరీక్షలకు అన్ని పరీక్షా కేంద్రాలల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రాలల్లో జరగనున్న పరీక్షలకు 15.021మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

**నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు :** టెట్ పరీక్షల నిర్వహణపై డీఈఓ మాట్లాడుతూ జిల్లాల్లో టెట్ పరీక్షకు అని ఏర్పాటు పూర్తి చేశామని తెలిపారు. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని తెలిపారు. హాల్ టికెట్లో పాటు ప్రభుత్వంచే గుర్తించి బడిన ఆధార్, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటిలో ఏదేని గుర్తింపు కార్డు వెంటతీసుకుని రావాలని సూచించారు. తిరుపతితో పాటు చెన్నైలోనూ మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఎటువంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరీక్షా కేంద్రంలోని అనుమతించబడవని తెలిపారు.

## ప్రమాదవశాత్తు నీటలో పడి ఇద్దరు మృతి

**తిరుపతి బ్యూరో,మేజర్‌న్యూస్:** తిరుపతి నారాయణవనం మండలంలో మంగళవారం విషాద ఘటన జరిగింది. నగరి మండలం గుండ్రాజుకుప్పానికి చెందిన గుణశేఖర్ (42) తిరువ ట్యంలో జరిగిన బంధువుల దహనక్రియలకు హాజరయ్యారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా తిరువ ట్యం కాజ్వే వద్ద నారాయణవనం రజక కాలనీకి చెందిన అంకమ్మ (72) బట్టలు ఉతుకుతూ నదిలో పడిపోవడాన్ని ఆయన గుర్తించారు. ఆమెను కాపాడడానికి గుణశేఖర్ నదిలోకి దూకా డు. అతనికి ఈత రాకపోవడంతో వృద్ధురాలితో పాటు అతనూ నీట మునిగి చనిపోయారు.

## టీటీడీ సేవలపై భక్తుల నుండి విస్తృతంగా అభిప్రాయాల సేకరణ



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి భక్తుల నుండి విలువైన అభిప్రాయాన్ని సేకరించేందుకు వివిధ రకాల ఫీడ్‌బ్యాక్ సర్వేలను టీటీడీ ప్రారంభించింది. రాష్ట్రంలోని ఆలయాల్లో భక్తులకు అందిస్తున్న సేవలపై ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు టీటీడీ ఐవీఆర్ఎస్, వాట్సాప్, శ్రీవారి సేవకుల ద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది.

**ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ సర్వే :** ఈ సర్వే ద్వారా భక్తులు తిరుమల యాత్ర పూర్తి అనుభవం, అన్న ప్రసాదం, కళ్యాణ కట్ట, శ్రీవారి ఆలయం, వసతి, లగేజ్ కౌంటర్, ప్రైవేట్ హోటళ్ల ధరలపై మొత్తం 17 ప్రశ్నలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు.



**వాట్సాప్ ఫీడ్ బ్యాక్ విధానం:** తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే (వాట్సాప్ నెం: 9399399399) టీటీడీ అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కళ్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజీ, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైనవి)ను ఎంచుకోవాలి.అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో ఫార్మాట్ ను ఎంచుకుని సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు/మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదు గా రేటింగ్ చేయాల్సి ఉంటుంది.భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్ఠంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు.

**శ్రీవారి సేవకుల ద్వారా అభిప్రాయ సేకరణ:** తిరుమల, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై శ్రీవారి సేవకుల సహకారంతో ప్రత్యక్షంగా అభిప్రాయ సేకరణ చేయడం జరుగుతోంది. ఈ విధానంలో సేవకులు ప్రశ్నావళితో కూడిన పత్రాలను అందిస్తారు. ఇందులో భక్తులు వివరాలు నమోదు చేసి తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు. భక్తుల అభిప్రాయాన్ని గౌరవిస్తూ, సేవలను మరింత మెరుగుపరచడం కోసం ఈ సర్వే ద్వారా వారి ప్రత్యక్ష అనుభవాలను సేకరించడం జరుగుతోంది.

**డయల్ యువర్ ఈవో ద్వారా:** ప్రతినెలా మొదటి శుక్రవారం టీటీడీ నిర్వహించే డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా టీటీడీ ఈవో స్వయంగా భక్తులతో మాట్లాడి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. ఇందుకు భక్తులు 0877-2263261 కు కాల్ చేసి తమ అభిప్రాయాలను టీటీడీ ఈవోకు నేరుగా తెలుపవచ్చు.

**ఈ-మెయిల్ ద్వారా అభిప్రాయాల సేకరణ:** టీటీడీ అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరిచేందుకు టీటీడీ ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా కూడా భక్తులు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చు.వివిధ మాధ్యమాల ద్వారా భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని అధిక సంఖ్యలో భక్తులకు ఉపయోగపడేలా సేవలను మరింత నాణ్యంగా అందించేందుకు టీటీడీ కృషి చేస్తోంది.

## ప్రభుత్వ ఆసుపత్రులో మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు చేపడతాం

**- జనవరి 1 నుంచి పార్కింగ్ ఫీజు లేదు**
**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
**- జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇటీవల వచ్చిన ఫిర్యాదులు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి వచ్చిన సలహాలను తీసుకొని మరింత మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో, అపోలో యజమాన్యంతో చర్చిస్తామన్నారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణంలో జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వారి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం విర్చువల్ విధానంలో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యాలయాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించగా.. చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాకే చిత్తూరు ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలను అందుబాటులో తెచ్చామని, మరిన్ని సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామన్నారు. చిత్తూరు అసెంబ్లీ



నియోజకవర్గ పరిధిలో విలేజ్ క్లినిక్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికరణ, నూతన నిర్మాణాల కోసం ఇటీవల మంత్రిని కలిసి విన్నవించగా రూ.3.84 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లా విభజన తర్వాత చిత్తూరులో జిల్లా ఔషధ నియంత్రణ అధికారి వారి కాలయం ప్రారంభం కావడం వల్ల మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజల కోరిక మేరకు జనవరి 1 నుండి ఆసుపత్రిలో పార్కింగ్ ఫీజును రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రికి వచ్చి వెళ్లేందుకు ప్రస్తుతం ఒకే గేట్ అందుబాటులో ఉందని, త్వరలో మరో రెండు గేట్లను ప్రారంభిస్తామన్నారు. ఔషధ నియంత్రణ అధికారులు క్రమం తప్పకుండా మెడికల్ దుకాణాలను తనిఖీ చేసి ప్రజలకు నాణ్యమైన మందులు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా డ్రగ్ అసోసియేషన్ వారి వినతి మేరకు స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తరచు ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి, రోగుల సమస్యలు గుర్తించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా రోగులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎంవో డా.సంధ్యారాణి, డీసీ హెచ్ డి. పద్మాంజలి దేవి, డ్రగ్ ఇన్స్పెక్టర్ కీర్తి, మెడికల్ సూపరిటెంట్ ఉషశ్రీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జి.సురేష్, అరుణ, రమేష్, విజయకుమార్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా.లోకేష్, నాయకులు వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, కూటమి పార్టీల నాయకులు, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

### చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ చొరవతో...

## కుప్పం - కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్ధశ



**- ఎన్డీఏ సర్కార్ సహకారంతో చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎన్.హెచ్.ఏ.ఐ కనెక్టివిటీ**
**- ప్రాంతీయ అభివృద్ధికి దోహద పడనున్న రోడ్ల అనుసంధానం**
**- త్వరలో పనులకు శ్రీకారం చుట్టనున్న జాతీయ రహదారుల సంస్థ**
**- భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదార్లకు మహర్ధశ పట్టనుంది. కుప్పం–హోసూర్– బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ ఎన్‌హెచ్ -140లకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చిత్తూరు ఎంపీ ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ అంశాన్ని లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించగా, స్పందించిన భారత ప్రభుత్వం రహదారుల అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. న్యూఢిల్లీ పార్ల మెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన ఎంపీ జాతీయ రహదారుల అనుసంధానంపై స్పందించారు, ఆంధ్రప్రదేశ్, చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని కొనియాడారు. ఏపీకి బాసటగా నిలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా రహదారుల అనుసంధానానికి సంబంధించి చిత్తూరు మరిన్ని వివరాలు మీడియాకు వెల్లడించారు. భారతదేశంలోని జాతీయ రహదారులను మెరుగుపరచడం, అనుసంధానం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలను, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం, ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా రవాణా సమయాన్ని, ప్రమాదాలను తగ్గించేందుకు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ తోడ్పడుతుందని చెప్పారాయన. అదేసమయంలో ప్రాంతాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడం ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ లక్ష్యమన్నారు. ఈ నేపథ్యంలోనే తాను కుప్పం–హోసూర్–బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే- కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్–ఎన్ హెచ్ -140 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి ఫలితాన్ని రాబట్టినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కుప్పం–హోసూరు–బెంగళూరు (గ్రీన్‌ఫీల్డ్ హైవే( 56 కి.మీ) ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ ద్వారా రాష్ట్రాల మధ్య స్నేహ పూరిత బంధాలను బలోపేతం చేస్తుందని, పారిశ్రామిక వృద్ధికి మద్దతు ఇస్తుందని, వ్యవసాయ–పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధిని పెంపొందిస్తుందని ఎంపీ వివరించారు. అలాగే బీకాణిపాకం టెంపుల్ లింక్ రోడ్ -ఎన్ హెచ్ -140 స్పూర్ 0.75 కి.మీ పొడవును మెరుగుపరచడం వల్ల కాణిపాకం ఆలయానికి రాకపోకలు సాగించేందుకు యాత్రికులకు సౌలభ్యంగా ఉంటుందని, ప్రాంతీయ అందుబాటును పెంచుతుందని తెలియజేశారు.ఈ ప్రాజెక్టులను వరుణ్ అగర్వాల్, సీజీఎం (టెక్నికల్), ఎన్‌హెచ్ఏఐ, న్యూ ఢిల్లీ వారు స్వీకరించారని, వారి మద్దతుతో, డీపీఆర్ తయారీ కోసం టెండర్‌బిడ్ 2025 సెప్టెంబర్‌లో పిలవబడిందన్నారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన బిడ్లు 2025 అక్టోబర్ 1న అందాయని, అంచనా ప్రక్రియ సమావేశంలో బిడ్డారులు పాల్గొని, ఓ నిర్ణయానికి వచ్చారని, టెండర్ కేటాయింపులు 2025 డిశంబర్15.న జరగనుందని ఆయన తెలిపారు.జాతీయ రహదారుల సంస్థ త్వరలో పనులకు శ్రీకారం చుట్టనుందని, దీంతో కుప్పం, కాణిపాకం జాతీయ రహదారులకు మహర్ధశ పట్టనుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీకి సంబంధించిన వివరాలను వివరించారు.

## నేడు స్వర్ణాంధ్ర- వికసిత్ భారత్ చైర్మన్ లంకా దినకర్ జిల్లా పర్యటన : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేడు 20 సూత్రాల కార్యక్రమాల అమలు స్వర్ణాంధ్ర- వికసిత్ భారత్ చైర్మన్ లంకా దినకర్ చిత్తూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ విజయవాడ నుండి రైల్లో బయలుదేరి 10 వ తేదీ ఉదయం చిత్తూరు ఆర్ అండ్ బి అతిథి గృహం నందు చేరుకుంటారు. కొంత సమయం విశ్రాంతి తీసుకుని ఉదయం చిత్తూరు కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, జిల్లాలో ఆరోగ్య, విద్య, అమృత స్కీం, జల జీవన్ మిషన్, పీఎం సూర్య గర్, కేంద్ర పథకాల అమలపై, పలు అంశాలపై సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు పత్రిక సమావేశం నిర్వహిస్తారని పై ప్రకటనలో తెలిపారు.

## ఆకుతోటవీధి "నడివీది గంగమ్మ"కు ప్రత్యేక పూజలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి పాదాల చెంత మంగళవారం ఆకుతోటవీధిలోని మేళ తాళాలతో నడివీధి గంగమ్మకు తలిగవేసి, కొబ్బరికాయలు కొట్టి, హారతులు ఇచ్చి ప్రతి ఇంటి నుంచి అంబలి తయారుచేసి నైవేద్యంగా సమర్పించి భక్తులకు ప్రసాదం గా వితరణ చేశారు! ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ పీ. భువన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల శ్రీవారి పాదాల చెంత ఆకుతోటవీధి, తీర్థకట్టవీధి, పంటవీధి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ప్రతి సంవత్సరం నడివీధి గంగమ్మ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. బీజేపీ నాయకులు పీ. నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో నగరంలో తాగునీటి సమస్య రాకుండా సకాలంలో వర్షాలు పడాలని, విష జ్వరాలు అంటు వ్యాధులు ప్రబలకుండా నగర ప్రజలంతా సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని ఆ గంగమ్మ తల్లికి నమస్కరించి మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పొన్నాల చంద్ర, సి.కే రవి, ఆకుతోట వీధి నిర్వాహకులు కఠారి రమేష్‌రెడ్డి, ఇర్ల వెంకటరమణారెడ్డి, గురువారెడ్డి, సురేష్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, రమేష్ బాబురెడ్డి, రెడ్డప్ప రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, యతి, జయచంద్రారెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్‌కి ఘన సన్మానం



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన జనసేన పట్టణ అధ్యక్షుడు పొన్నా కాట య్య మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థా నం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయనతో శీతారాముల వారి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు కారం చేటి మల్లికార్జున రావు, టీడీపీ యువ నేత ప్రముఖ కాంట్రాక్టర్ వేనాటి ప్రవీణ్ రెడ్డి, పూలం బేటి రాఘవేంద్ర, శివకుమార్ పాల్గొన్నారు.

## తడలో ఘనంగా ప్రతిభావంతుల దినోత్సవం



**తడ, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ప్రత్యేక ప్రతిభావం తుల దినోత్సవం సందర్భంగా తడకండ్రిగ, భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ ప్రతిభావం తుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధి కారులు వేముల, మల్లికార్జున, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని హరిత, రిటైర్డ్ హెచ్ ఎం సురేంద్ర, తెలుగు టీచర్ చెంగయ్య హాజరైనారు. భవిత కేంద్ర నిర్వాహకులైన కల్పన, ప్రియాం కను వారు చేస్తున్న సేవలను పలువురు ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదలపై విద్యార్థులకు అవగాహన



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించే భాగంగా తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై అరుణా చలం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను తెలియ జేశారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు విద్యార్థులు సహకరించాలని కోరారు. మైనర్లు ద్విచక్ర వాహనాలను ఇతర వాహనాలను నడపకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానికులు కళాశాల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**తడ, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని చైతన్య మేస్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై కె కొండయ్య నాయుడు ఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించగా మృతుడు గుర్తు తెలియకుండా ఉన్నాడని తెలిపారు. ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి గురించి ఎవరికైనా ఆచూకీ తెలిసిన వారు వెంటనే తడ పోలీసులను సంప్రదించాలని ప్రత్యేకంగా తడ ఎస్సై నెంబర్ 9440796 362 కు సమాచారం ఇవ్వాలని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తిరుపతిలో చైన్ దొంగలు అరెస్ట్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ పెరిమాళ్ళపల్లి సమీపంలో రెండు రోజుల క్రితం ఆటోలో నుంచి మహిళను తోసేసి చైన్ చోరీ చేసిన విషయం తెలిసిందే. 48 గంటల్లోనే దొంగలను అరెస్ట్ చేశారు తిరుపతి పోలీసులు. నిందితులు రైల్వే కోడూరు శ్రీరామ్ నగర్ కు చెందిన కె.జయకృష్ణ, ఎమ్ .శిరీష, పుల్లంపేట మండలం కొట్టలపల్లికి చెందిన ఎల్ .వినీలగా గుర్తించారు. మహిళ మెడలో లాక్కున్న 24 గ్రాముల బంగారు చైన్, వారు ఉపయోగించిన కత్తులు, ఆటో ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తిరుపతి రూరల్ సి ఐ చిన్న గోవిందు ఒక ప్రకటన లో తెలిపారు.

## మూడు రోజుల్లో తాగునీటి సమస్యకు పరిష్కారం



**సూళ్లూరుపేట: మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని సూళ్లూరు దళిత వాడకు త్రాగు నీటి సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ల చిన్నా, చేసిన పిర్యాదుకు పరిష్కారం చూపించిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్,యన్. విజయశ్రీ, పురపాలక కమీషనర్ కె. చిన్నయ్య, చొరవతో చర్యలు తీసుకుని రిపేరు లో ఉన్ ఎన్టీఆర్. సుజల వాటర్ ప్లాంట్ను మూడు రోజుల్లో పనులు పూర్తి చేయించి ప్రజలకు త్రాగు నీటిని అందుబాటులోకి రావడం జరిగిందని అన్నారు. మా పట్ల శ్రద్ధ చూపి మా సమస్యకు పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే కి, కమీషనర్ కి సూళ్లూరు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నాణ్యమైన విద్య వైపు విద్యార్థులను తీసుకెళ్లాలి



పలమనేరు మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలమనేరు మండలంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులకు, సిఆర్ఎం టి లకు జరుగుతున్నటువంటి బోధన ప్రక్రియ పరిశీలన కొరకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విద్యా స్థాయిని వారి ప్రగతిని ప్రత్యేక ఫార్మేట్ ద్వారా పరిశీలించాలని వారి విద్యా స్థాయిని పెంపొందించడానికి బోధనభ్యసన ప్రక్రియలో సమూల మార్పులు తీసుకురావాలన్నారు. ఎంఈఓ 2 బాల సుందరం మాట్లాడుతూ ఈటీచ్టు ప్రోగ్రాం కృత్యాలను పాఠశాల స్థాయిలో స్పష్టంగా అమలు జరగాలని సూచించారు. కార్యక్రమంలో రిసో ర్స్ పర్సన్స్ సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు సిఆర్ఎం టిలు పాల్గొన్నారు.

# వైసిపి సోషల్ మీడియా హద్దు దాటుతోంది

-ఇష్టానుసారం పోస్టులు పెడితే తాటతీస్తాం
-జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ హెచ్చరిక

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** వైసిపి సోషల్ మీడియా హద్దు దాటుతోం దని, వారి ఇష్టానుసారం సోషల్ మీడియాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడం ఇకనైనా మానుకోకపోతే తాట తీస్తామని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వ్యంగ్యంగా అతనిని అవమానిస్తూ పెట్టిన పోస్టులను ఖండిస్తూ వైసీపీ సోషల్ మీడియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారికి ఫిర్యాదును అందజేశారు. అనంతరం కిరణ్ రాయల్



మాట్లాడుతూ జనసేన అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం,నోరు పారేసుకోవడం లాంటివి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని,వాస్తవానికి సోషల్ మీడియాను విస్తృతంగా మొదట వినియోగించింది జనసేన పార్టీ అనే విషయం వైసిపి పేటీఎం బ్యాచ్ గుర్తుపెట్టుకుంటే మంచిదన్నారు. నిన్నటి రోజున వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలోని తమ అఫీషియల్ పేజీలో ఆర్థిక నేరస్తుడైన జగన్ కాళ్లను పవన్ కళ్యాణ్ మొక్కినట్లు ఫోటోలు పెట్టి వైరల్ చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మండి పడ్డారు. తమ జనసైనికులు సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలతో పోస్టులు పెడితే.. వైసీపీ నేతల కాపురాలు కూలిపోతాయని హెచ్చరిం చారు. పరకామణి కేసులో జనసేన నాయకులు 30 లక్షలు తీసుకు న్నారని ఆరోపణలు చేశారు.అయితే భూమన కుటుంబం 30 కోట్ల రూపాయలు స్వాహా చేశారా అని ప్రశ్నించారు. ఇకనైనా వైసీపీ సోషల్ మీడియా పేటియం బ్యాచ్ ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుని వ్యవహరిం చాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు.కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు శ్రీహరి, శివకుమార్, రాహుల్,జనసేన నాయకులు మనోజ్, లోకేష్, ముని, పురుషోత్తం లతోపాటు యువ నాయకులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే ... కఠిన చర్యలు తీసుకుంటాం : సీఐ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మైనర్లు ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదం అత్యధికంగా జరుగుతున్నా యని, తల్లిదండ్రులు, మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, అప్పుడే ప్రాణాలు కాపాడుకోవచ్చునని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ తెలిపారు. చంద్రగిరిలో జాతీయ రహదారులు ఎక్కువగా ఉన్నాయని, ఈ రహదారుల్లో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే జాతీయ రహదారి ప్రదేశాలను ఆయన గుర్తించి సిబ్బందితో పరిశీలించారు. అక్కడే వాహనదారులను ఆపి అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




నెలరోజుల పాటు చంద్రగిరి పరిసర ప్రాంతా లలో స్పెషల్ డ్రైవ్ ఉంటుందని తెలిపారు. ప్రమా దాల ఎక్కువగా జరగడానికి కారణం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కారు ఇతర వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోకపో వడం, మద్యం తాగి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడమేనన్నారు. వీటిని అదుపు చేసేందుకు చంద్రగిరి పరిసర ప్రాంతాలలో నెలరోజుల పాటు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే చర్యలు తప్పవన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. ప్రజల ప్రాణాలు కాపాడటం పోలీసుల బాధ్యత అన్నారు. వాహన చోదకులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అనిత, రవీంద్రనాథ్, మురళీమోహన్, ఏఎస్ఐ నాగమణి, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## బలిజ భవనానికి 2.46 ఎకరాలు కేటాయింపు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో బలిజ భవనం కోసం ప్రభుత్వం పలార్లపల్లి రెవెన్యూ పరిధిలో 2.46 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇప్పటికే బలిజ భవన ప్రహరీ నిర్మాణం కోసం రూ. 30లక్షలు మంజూరు చేయగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 2018లోనే బలిజ భవన నిర్మాణం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం భూమిని కేటాయించినా ఉత్తర్వులు జారీ చేయలేదు. ఈ నేపథ్యంలో ఇవాళ 2.46 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. బలిజ భవనానికి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబులకు కుప్పం శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం నాయకులు గోపీనాథ్ మరియు బలిజనేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయ లబ్ధి కోసం దేవాలయ కూల్చివేత ఆరోపణ !



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సి బండపల్లి గ్రామంలో దేవాలయం కూల్చివే శారంటూ వచ్చిన ఆరోపణలు కేవలం కొంతమంది స్వార్థపరుల రాజకీయ లబ్ధి కోసమేనని గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆరోపించారు. తమ గ్రామంలో పురాతన రామాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకుని దేవాలయ పునర్నిర్మాణానికి పూనుకున్నామని, భక్తుల సహకారంతో నూతన దేవాలయ గర్భాలయాన్ని పూర్తిచేసి, ప్రాకార మండపం నిర్మాణానికి అడ్డుగా ఉన్న శిధిల భవనాన్ని తొలగించామన్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని గ్రామంలోని కొంతమంది స్వార్థపరులు పురాతన దేవాలయాన్ని కూల్చివేశారంటూ ఆరోపణలు చేస్తూ మీడియాలో ప్రచారం చేయించారని ఇది పూర్తిగా అవాస్తవమంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయంలోని సీతా లక్ష్మణ సమేత రాముల వారి విగ్రహాలను పూజలు నిర్వహించి పక్కనే నూతనంగా బాలాలయం నిర్మించి అందులో భద్రపరిచామని, దేవాలయ నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అవుతాయని తెలుసుకుని ఆ కాంట్రాక్టు పొందేందుకే కొంతమంది ఈ ఆరోపణలు చేసినట్లు తెలిపారు. గ్రామ పెద్దలపై గ్రామస్తులపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించామని దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.

## కోటి సంతకాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి

– వైకాపా మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం



**తడ, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ మంత్రి, వైకాపా ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షు లు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనల మేర కు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా సూళ్లూ రుపేట నియోజకవర్గం వ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాలను జిల్లా కార్యాలయానికి పంపించేందుకు నేడు 2:00 గంటలకు, నాయుడుపేట పట్టణంలోని వైకాపా కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ నుంచి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య జెండా ఊపి కోటి సంతకాల ప్రతులను నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి పంపుతారు. తడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైయస్సార్పీపీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మండల వైకాపా అధ్యక్షుడు సర్పంచ్ కెలవి ఆర్ముగం తెలిపారు.

## వెంకటరెడ్డి పాలెం రోడ్డుకు మోక్షం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీలోని వెంకటరెడ్డి పాలెం దళితువాడ రోడ్డుకు మండల టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి చొరవతో మోక్షం లభించింది. మొన్న నిన్నటి వరకు పాద చారులు నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా, అధ్వా నంగా ఉన్న వెంకటరెడ్డి పాలెం దళిత వాడ రోడ్డు టిడిపి నాయకుడు పోలయ్య చొరవతో రోడ్డు పనులు చేపడుతున్నారు. గతంలో ఈ రోడ్డు పరిస్థితిని ఎంబేటి పోలయ్య మండల టిడిపి నాయకులు నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సహకారంతో రోడ్డు పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో యంపల మహేష్ ఏం బేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి పథకానికి గీతారాఘవన్ విరాళం



**నగరి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి పథకానికి గీతా రాఘవన్ విరాళం అందించారు నగరి తడుకుపేటకి సంబంధించిన 20 మంది బాలికలకు తపాలా కార్యాలయంలో గీతారాఘవన్ విరాళం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల భవిష్యత్తుకు నిర్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి పథకానికి తపాలా సిబ్బంది విరాళాలను అందించారు ఈ కార్యక్రమంలో పోస్టు అసిస్టెంట్ కే కిషోర్ శ్రీనివాసులు షర్మిల పెరుమాళ్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## హర్షవర్ధన్‌కు ఎమ్మెల్యే బొజ్జల స్వాగతం పలికి సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం 10 సంవత్సరాలు అంధ బాలుడు హర్షవర్ధన్ 220 కిలోమీటర్లు నంగిలి నుంచి శ్రీకాళహస్తికి స్కేటింగ్ ప్రారంభించి శ్రీకాళహస్తికి చేరుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి హర్షవర్ధన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, అనుకున్నది సాధించాలంటే ఏది అడ్డు కాదు అని హర్షవర్ధన్ నిరూపించాడని తెలిపారు.

## సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలా

**– తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ధర్నా**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** డీఎస్సీ ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలని భావించడం సబబు కాదనీ, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలంటూ నిరసన తెలిపారు. సుప్రీమ్ తీర్పు కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీస్ ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని జిల్లా కోశాధికారి కే మోహన్ బాబు విచారం వ్యక్తం చేశారు. సర్వీసు ఉపాధ్యాయులుగా ఎంతో అనుభవం, శిక్షణ పొందిన వారికి టెట్ నిర్వహించాలని చెప్పడం అవివేకమని అభిప్రాయపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శులు వై విజయశ్రీ, హేమాంబరధరరావు, వెంకట కృష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివ కుమార్, దీపిక, మునయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నిలిచిన నీరును తొలగించిన సర్పంచ్ కెలవి ఆర్ముగం



**తడ, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన ద్విత్వ తుఫాన్,భారీ వర్షాల ప్రభావంతో తడ గ్రామపంచాయతీ లోని అయ్యపనగర్ నందు రోడ్డుపై నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉండగా ఆ ప్రాంత ప్రజలు తడ సర్పంచ్ కెలవి ఆర్ముగంకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ మంగళవారం ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి రోడ్డుపై ఉన్న నీరును మోటార్ల సాయంతో పంచాయతీ కార్మికులతో తొలగించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు సర్పంచ్ కెలవి ఆర్ముగం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుంజి మస్తానయ్య, సచివాలయ సిబ్బంది వున్నారు.

## ఏడు గంగమ్మలకు స్వామి, అమ్మవార్లు సారే సమర్పణ




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏడు గంగమ్మల జాతర వైభవంగా ప్రారంభం అయింది. శ్రీకాళహస్తి పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. పుణ్యక్షేత్రంగా, శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఓ ధార్మిక కార్యక్రమం ప్రత్యేకతగా జరుగుతుంది. ప్రతి ఏడాది నవంబర్ మాసం ఆఖరిలో డిసెంబర్ మొదటి వారంలో ఏడు గంగమ్మలు జాతరను శ్రీకాళహస్తి దేవస్థానం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ 9 వతేదీ ప్రారంభమై 10 వతేదీ జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున గంగమ్మకు సారె ను శాస్త్రోత్కంగా వేదమంత్రోత్సవాలు మధ్య సమర్పించారు. శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఈవో టి బాపిరెడ్డి, చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, దేవస్థానం పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. దేవస్థానం ఈవో బాపిరెడ్డి పర్యవేక్షణలో సారే కార్యక్రమం కన్నులు పండుగ సాగింది. గంగమ్మ ఆలయం వేద పండితులకు సారే ను సమర్పించారు.

## ప్రతి సమాఖ్య ఆదర్శ సమాఖ్యగా రూపొందాలి : డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం మండల కేంద్రంలో లోని మంగళవారం వెలుగు కార్యాలయం నందు ఆదర్శ గ్రామం, మండల సమాఖ్య లు ఏవిధంగా ఉండాలి అనే దాని పై మండల సమాఖ్య కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కు 4 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా వెలుగు కార్యక్రమం ప్రారంభించిన తర్వాత మహిళలు ఇప్పటికే ఎన్నో విజయాలు సాధించారని వాటిని వారి ద్వారా చూపించడం జరిగింది. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది ప్రతి వ్యక్తికి కల, కుటుంబం కల, గ్రామం కల ఉండాలి, గమ్యం ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా కల సాకారం చేసుకోవడానికి ఎలాంటి చిక్కుముడులు వస్తాయి, వాటిని ఎలా అధికమించాలి, ఆదర్శ గ్రామం ఏర్పాటు కావాలంటే ఏవిధంగా ముందుకు సాగాలి అనే విషయాలపై శిక్షణ కొనసాగుతుందని తెలియజేశారు, ఇందులో భాగంగా ఈ రోజు పేదరికానికి గల కారణాలు ఏమిటి, వాటిని అధికమించాలి అంటే ఏమి చేయాలి, గ్రామం కల లో ఏమి ఉండాలి అనేది సభ్యులు ను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి ద్వారా చర్చించి అందరి భాగస్వామ్యంతో ప్రెజెంటేషన్ చేయడం జరిగింది, అంతకు ముందు జెండర్ కార్యక్రమాలులో మూడవ వారంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుమూర్తి సీసీలు పార్వతమ్మ, సుధాకర్, అరుణ, అకౌంటెంట్ స్వర్ణలత అకౌంటెంట్ మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## 13న జిల్లా ఏపీ ఎన్జీజీ వో అసోసియేషన్ ఎన్నికలు

చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్: జిల్లా ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 13 వ తేదీన ఎన్జీవో హెూం చిత్తూరు నందు నిర్వహించబడునని జిల్లా ఎన్జీజీవో అధ్యక్షులు కె.వి రాఘవులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఎన్నికలు నిర్వహించుటకు గుంటూరు జిల్లా ఎన్జీజీవో అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు కె.వి రాఘవులు ఎన్నికల అధికారిగా నియమించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణకు సహాయ ఎన్నికల అధికారిగా గుంటూరు జిల్లా కార్యదర్శి శ్యాం సుందర్ ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జగదీశ్వరరావు వారిని ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి నియమించడం అయినదని. పై ఎన్నికల నిర్వహణకు జిల్లాల్లోని ఆరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గము తప్పనిసరిగా చిత్తూరు జిల్లాలో జరగబోయే ఎన్నికలకు హాజరు కావలసిందిగా కోరడమైనదని తెలిపారు.

## బస్ షెల్టర్ నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కోట, వాకాడు, చిట్టమూరు మండలా లకు ప్రధాన అనుసంధాన కేంద్రంగా ఉన్న కోట క్రాస్ రోడ్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి రూ.5 లక్షల తన కోటా కింద నిధులు మంజూరు చేశారు. గతంలో రోడ్డు విస్తరణలో భా గంగా బస్ షెల్టర్‌ను తొలగించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు ఎదురయ్యాయి. తొలగించిన బస్ షెల్టర్ తిరిగి నిర్మించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు మీదే నిలబడి గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి దుస్థితి, మూడు మండలాలకు వెళ్లే కూ డలి కావడంతో ఎప్పుడూ రద్దీ ఎక్కువగా ఉంటుందని సమస్య తీవ్రతను స్థానిక ప్రజలు, నాయ కుల ద్వారా తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళి బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీకి విజ్ఞప్తి చేశారు. దీనిపై తిరుపతి ఎంపీ వెంటనే స్పందించారు. ఈ మేరకు నిధులు కేటాయిస్తున్నట్లు అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేయబడ్డాయి. బస్ షెల్టర్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఎంపీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## బ్లైండ్ స్కేటింగ్ తో ప్రపంచ రికార్డు

**నేటి యువతకు హర్షవర్ధన్ ఆదర్శనీయం : తోట వాసుదేవ**



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రపంచ రికార్డు కు 11 ఏళ్ల మురారీ హర్షవర్ధన్ అంధ విద్యార్థి ప్రపంచంలోనే తొలిసారిగా నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మారథాన్ లో ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ కార్యక్రమన్ని కర్ణాటక – ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల వద్ద నంగిలి చెక్‌పోస్ట్ నుంచి ప్రారంభించి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు హర్షవర్ధన్ చేరుకోనున్నారు. ప్రపంచ రికార్డులకు శాప్ ద్వారా ఆర్థిక సహకారాలు అందించి, ఉమ్మడి జిల్లాల అధికారులు పర్యవేక్షణతో స్కేటింగ్ ను పూర్తి చేశారు. ఈ కార్యక్రమం తిరుపతి చిత్తూరు జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థ అధికారి.ఎన్.శశిధర్, బి.ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మేరకు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా రికార్డు పత్రాలు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ హాజరై నేటి యువతకు హర్షవర్ధన్ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇందుకు రికార్డుల న్యాయ నిర్ణేతులుగా వ్యవహరించిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఏపీ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్.టి.రామకృష్ణ రెడ్డి, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, శ్రీనివాస్ రావు, విశ్వం స్కూల్ అధినేత విశ్వచందన్ రెడ్డి, వజ్ర ఓల్డ్ రికార్డు, పి.హరిణి, వారి ద్వారా పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి.ఎన్.శశిధర్, చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి. బి.ఉదయభాస్కర్, మురారి హర్షవర్ధన్ శిక్షకులు, కోచ్ జి.ప్రతాప్, శాప్ కోచ్ వీ.జీ.ప్రేమ్ నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ కోచ్ లు డీఎస్సీ కోచ్చులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలో చదవడం రాయడం ఖచ్చితంగా రావాలి

**– ప్రాథమిక పాఠశాల్లో 75రోజుల ప్రణాళిక : డీఈఓ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్యారెంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ (జీఎఫ్ఎల్ ఎన్) కింద ప్రాథమిక స్థాయి పిల్లలకు చదవడం, రాయడం ఖచ్చింతంగా రావాలని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు జీఎఫ్ఎల్ఎన్ పథకం కింద 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లా విద్యాశాఖ ఇప్పటికే అన్ని పాఠశాలల్లో ప్రారంభించిడం జరిగిందని ఒక ప్రటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉదయం సాధారణ సిలబసన్ను, మధ్యాహ్నం గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి(జి ఎఫ్ ఎల్ ఎన్) బోధించాలని ఉపాధ్యాయులకు ఆయన ఆదేశించారు. పిల్లలు ప్రాథమిక స్థాయిలోనే తెలుగు, ఆంగ్లంలో ధారాళంగా చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం, గణితంలో ప్రాథమిక స్థాయి లెక్కలు చేయడం వంటి బేసిక్స్ ను వచ్చేలా ప్రణాళిక రచించామని తెలిపారు. 1–2 తరగతులకు, 3–5 తరగతులకు వేర్వేరుగా యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. దీని ఫలితంగా విద్యార్థులు పై తరగతులకు వెళ్లేసరికి కష్టమైన పాఠ్యాంశాలను కూడా సులభంగా అధిగమించగలరని పేర్కొన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 24 వరకు ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పటిష్టంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చట్ట వ్యతిరేకం, తక్షణం ఉప సంహరించుకోవాలి

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం తగదని, వెంటనే ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైసీపీ నేతలు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరంకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరంకు వ్యతిరేకంగా వివిధ గ్రామాలలో సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండే ప్రభుత్వంలో ఉన్న మూడు పార్టీలు నాయకులు మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం వంటి అంశాలను పున పరిశీలించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలు ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, షేక్ షేరాజ్ భాష, తొట్టంబేడు మండలం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కంటా ఉదయ్, శరవణ కుమార్, శ్రీవారి సురేష్ , పసల సుమతి, పసల యుగంధర్, అమ్మ పాలెం కె దేవా, ఎం ముని కృష్ణారెడ్డి, జూమ్లేష, పఠాన్ ఫరీద్ ఖాన్, కె హరి నాయుడు, పసల కృష్ణయ్య, పులి రామచంద్రయ్య, పీఎం చంద్ర, అంకయ్య, జి విజయ్ కుమార్ రెడ్డి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం





(మొదటిపేజీ తరువాయి)

పర్యాటకం, కనెక్టివిటీని పెంచుతుందని మరియు ఈ మార్గంలో చుట్టుపక్కల ప్రాంతాలలో ఆర్థిక కార్య కలాపాలను ప్రేరేపిస్తుందన్నారు. ఈ కొత్త రైలు మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక సికింద్రాబాద్ నుండి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుందని, దాని మార్గంలో ఇది ఒక ముఖ్యమైన శివాలయం అయిన పర్లి వైజ్‌నాథ్‌ను కూడా కలుపుతుందన్నారు. 2014 నుండి ఆంధ్ర ప్రదేశ్ రైలు మౌలిక సదుపాయాలలో గణనీయమైన వృద్ధిని సాధించిందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. 2014 నుండి ఆంధ్రప్రదేశ్ 100% విద్యుదీకరణతో 1,580 కి.మీ కొత్త ట్రాక్ ను జోడించిందని, రాష్ట్రంలో ఇప్పుడు 73 అమృత్ స్టేషన్లు (23,125 కోట్లు) ఉన్నాయన్నారు. 800 ఫ్లైఓవర్లు వంతెనల నిర్మాణం, 110 లిఫ్టులు, 40 ఎస్కలేటర్ల ఏర్పాటు, అలాగే 16 వందే భారత్ (8 జతలు) 6అమృత్ భారత్ (3జతలు) రైలు సేవలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తిరుపతిలో, భారత రైల్వేలు రూ.312 కోట్ల విలువైన తిరుపతి అమృత్ స్టేషన్‌తో సహా ప్రాజెక్టులను అమలు చేస్తున్నాయన్నారు. తిరుపతి పాకాల-కాట్పాడి డబ్లింగ్, గూడూరు-రేణిగుంట 3డి లైన్, నడికుడి శ్రీకాళహస్తి కొత్త లైన్, విజయవాడ-గూడూరు 3డి లైన్ యేర్పేడు-పూడి బైపాస్ లైన్ వంటి ప్రధాన ప్రాజెక్టులు కొనసాగుతున్నా యన్నారు. రాష్ట్ర మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ ఈ ప్రాంతంలో ఆలయ పర్యాటకాన్ని పెంచుతుందని యాత్రికుల ప్రయాణి కులకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. కొత్త లైన్లు, డబ్లింగ్, బై-పాస్ లైన్, రైల్ ఓవర్ బ్రిడ్జిలు వంటి రాష్ట్రంలో చేపట్టిన వివిధ రైలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రైల్వే ప్రాజెక్టుల ను పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారని, టాస్క్ ఫోర్సును కూడా ఏర్పాటు చేసి రైల్వే సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. రాబోయే కాలంలో కూడా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు తిరుపతి నుండి షిరిడి కి రైలును నడుపుతామని రైల్వే శాఖ జీఎం చెప్పారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటికే 36 వేల కోట్ల రూపాయలతో అనేకమైనటువంటి రైల్వే పనులు జరుగుతున్నాయన్నారు. ఆ పనులన్నింటినీ వేగవంతం చేస్తున్నామన్నారు. అంతే కాకుండా 6700 కోట్ల రూపాయలతో తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలలో రైల్వే డబుల్ లైన్ పనులు కూడా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారన్నారు. ముఖ్యంగా వందే భారత్ రైలు భారతదేశంలో ప్రవేశపెట్టాక ప్రయాణికులకు చాలా సౌకర్యవంతం గా ఉందన్నారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ లో పెండింగ్లో ఉన్న రైల్వే స్టేషన్ నిర్మాణాలు గానీ, ఇతర రైల్వే ప్రాజెక్టకు సంబంధించిన పనులన్నింటికీ తమ ప్రభుత్వం పూర్తిగా సహకరించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రుద్రకోటి, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి తిరుపతి నగర డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ సి రాజా నాయక్, విజయవాడ ఆర్ అండ్ బి ఈ.ఎన్.సి ఎంవి.ఆర్ వివేకానంద రెడ్డి, రైల్వే శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.




# టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు పేర్లు మార్చండి

## బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డికి విజ్ఞప్తి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు ప్రస్తుతం ఉన్న పేర్లను మార్చి వేరే పేర్లను పెట్టాలని టిటిడి



షాపింగ్ కాంప్లెక్స్‌ల అసోసియేషన్ నాయకులు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి టిటిడి బోర్డు సభ్యుడు జి.భాను ప్రకాష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ తిరుపతిలో టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్ శ్రీదేవికాంప్లెక్స్, ఎస్వీ కాంప్లెక్స్, పురందరదాస్ కాంప్లెక్స్, డిఆర్.మహల్ కాంప్లెక్స్‌లో గల సమస్యలను టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డికి వివరించారు. పేరు మార్పు, స్థిర అద్దెకు సంబంధించి గత ప్రభుత్వ బోర్డులో జీవోలు పాస్ అయిన కూడా తిరుమల వరకు మాత్రమే పేర్లు మార్పులు జరిగాయని, తిరుపతిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లకి రెవెన్యూ, విజిలెన్స్ సర్వే జరిగినా ఇంకా పేర్లు మార్చలేదని షాపు యజమానులు, కొనుగోలుదారులు భాను ప్రకాష్ రెడ్డికి వివరించారు. వివిధ కాంప్లెక్స్‌లలో సెక్యూరిటీ సమస్య, మౌలికవసతులు, కాంపౌండ్‌వాల్ సమస్యను, ఆయనకు తెలియజేశామన్నారు. భాను ప్రకాష్ రెడ్డి స్పందిస్తూ సమస్యలను ఈనెల 16వ తారీఖున టిటిడి బోర్డు మీటింగ్ జరుగుతుందని,అర్జీ రూపంలో మీ సమస్యలను ఇస్తే, బోర్డు మీటింగ్‌లో పెట్టి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కాంప్లెక్స్ ఓనర్స్ అండ్ కొనుగోలుదారులకు హామీ ఇవ్వడం జరిగింది అని చెప్పారు. తిరుపతిలోని ఐదుషాపింగ్ కాంప్లెక్స్ బాధితులు సమస్యలు తెలియజేశారు.

# కళత్తూరులో కలెక్టర్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

వాటిని ఉద్దేశించి మాట్లాడారు. అన్నీ వస్థాయ్ ఆర్థికంగా ఆదుకుంటాం జిల్లా కలెక్టర్ స్థానికులు కోరినట్లు పక్కాఇంటి స్థలం, ఇళ్ళు మంజూరు చేస్తామన్నారు.కొట్టుకుపోయిన సిలిండర్లను ఆయా




కంపెనీలతో మాట్లాడి ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలో మూడు రోజులు ఆధార్ కేంద్రాలు, మూడు రోజులు బ్యాంక్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసి అందరికి అదే నెంబర్లతో ఆధార్, బ్యాంక్ పాసు పుస్తకాలను అందిస్తామన్నారు. అదేవిధంగా రెవెన్యూ పాసుపుస్తకాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సర్టిఫికేట్లను తిరిగి అందించేందుకు ఆయా కాలేజీలు, పాఠశాల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అందుకు అయ్యే ఖర్చు మొత్తం స్వయంగా తానే భరిస్తానని కలెక్టర్ భాధిత కుటుంబాలకు విద్యార్థులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజి, సీసీ రోడ్లు, కరెంటు, త్రాగునీరు వంటి ముఖ్య వసతులను కేవలం నెలరోజుల్లోనే పూర్తి స్థాయిలో కల్పిస్తామన్నారు. ఇసక మేటలు, కోతలకు గురైన పంట భూములకు నష్ట పరిహారం అందించడంతొ పాటు, మృతి చెందిన మూగ జీవాలకు కచ్చితంగా నష్ట పరిహారం చెల్లించడమే కాకుండా వ్యవ సాయ భూములను సాగులోకి తెచ్చుకు నేందుకు కూడా మార్గం కల్పిస్తామని తెలిపారు. కళత్తూరు ఘటనపై ప్రభుత్వం చాలా శ్రద్ధగా స్పందించిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ ఆదేశాలతొ అధికారులు యుద్ధ ప్రతికన సహాయక చర్యలు చేపట్టారని, అందుకు అధికారులు, అధికార సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

# మోస్ట్ వాంటెడ్ నిందితుడి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

వంటి ప్రమాదకర ఆయుధాలతో దాడులు చేయడం అతని నైజం. గంజాయి ట్రక్స్ అక్రమ రవాణా చేసి నెల మామూలు వసూలు చేయడం బెదిరింపులు సెటిల్మెంట్లు వంటివి నిర్వహిస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు రాష్ట్రంలో 50కి పైగా కేసులు నమోదయ్యాయి. చిత్తూరులో కేసు నమోదు కావడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ తన సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లో తుమ్మిందపాలెం క్రాస్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. 2010 సంవత్సరంలో తొలి నేరంతో జైలుకు వెళ్లిన నిందితుడు అప్పటినుంచి దొంగతనాలు రాబరీలు దారి దోపిడీలు హత్యలు హత్యయత్నాలు గంజాయి డ్రగ్స్ కొట్లాట కేసుల్లో పాల్గొంటూ కరుడుగట్టిన నేరస్తుడిగా మారాడు. కాట్పాడి పోలీస్ స్టేషన్లో ఇతనిపై రౌడీ షీట్ కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. 2018లో గ్యాంగ్‌వార్ నేపథ్యంలో హత్యాయత్నం నుంచి తప్పించు కున్న ఇతడు నాలుగు రోజులకే ప్రత్యేకి గ్యాంగ్ కు చెందిన వ్యక్తిని హతమార్చాడు. ప్రస్తుతం ఇతనిపై తమిళనాడు రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 50కి పైగా కేసులు చిత్తూరు జిల్లాలో ఒక కేసు ఉన్నట్లు నిర్ధారణ అయింది. 2023లో జైలు నుంచి విడుదలైన తరువాత పోలీసుల నుంచి తప్పించుకునేందుకు గుడిపాల మండలా నికి చేరుకున్న ఇతడు అణుపు ఎస్టి కాలనీ చెందిన దీపక్ కుటుంబంతో పరిచయం పెంచుకొని అతని కుమార్తెపై బలవంతపు ప్రేమ పేరుతో బెదిరింపులకు పాల్పడి అడవిలోకి తీసుకెళ్లి గత సంవత్సర కాలంగా అత్యాచారానికి పాల్పడి నట్లు వెల్లడైంది. గత నెల 24న బాధితురాలిని మోటార్ సైకిల్ పై అపహరించి ఆమె తల్లిదండ్రులు తమ్ముడి పై కత్తితో దాడి చేసి పెప్పర్స్ వాడి వారం రోజులపాటు మామిడి తోటలోని నిర్బంధించి అనేకసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడు జాన్ అలెక్స్ తండ్రి జాన్ స్వస్థలం కన్యా కుమారి తమిళనాడులో నివసిస్తున్నాడు. మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్, ప్రాణాలకు తెగించి పట్టుకున్న గుడిపాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామ్మోహన్, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సీఎన్‌ఆర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏడు రోజులపాటు దత్తత గ్రామమైన వసంతాపురం గ్రామ పంచాయతీ పరిధిలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పరిసరాలు పరిశుభ్రత, పిచ్చి మొక్కలను తొలగించుట, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన, మొక్కలు నాటడం, మత్తుపదార్థాల మీద అవగాహన మొదలైన కార్యక్రమాలు ర్యాలీలు, అవగాహన సదస్సులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మాన్ని సమర్థవంతంగా పూర్తిచేసిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను కళాశాల కరస్పాండెంట్ లోకేష్ అభినందించారు. కళాశాల యాజమాన్యం లోకేష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి సమాజ సేవ, సహాయం చేసే గుణం, మంచి నైతిక విలువలు, ధైర్య సాహసాలను అలవర్చుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథం, ఎన్‌ఎస్-ఎస్ ప్రోగ్రాంఅధికారి అర్జున్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, అధ్యాపకులు హేమంత్‌కుమార్, గాయత్రి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## తలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు, సోనియా గాంధీ 79 వ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం, రేణిగుంట మండలం, గురవరాజు పల్లి ఎస్టీ కాలనీలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని పిల్లలు నడుమ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ప్రాణాలు అర్పించి, ప్రజల కోసమే జీవిస్తూ ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక కుటుంబం గాంధీలు కుటుంబమని భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధహస్తాలు నుండి స్వాతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదలు పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, ఏర్పేడు మండల నాయకులు గోపాలరావు, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే నగరి నియోజకవర్గం కానీ వసతులు మాత్రం శూన్యం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నింద్ర విజయ పురం మండలం ప్రజలకు అనుకూలంగా నగరి నుంచి చిత్తూరుకు బస్సులు నడపండి. నగరి నియోజకవర్గానికి రెండు జిల్లాల్లో కలపడం కాదు వారి కనీస అవసరాలు తీర్చాలని ఆలోచన లేదా పుత్తూరు డిపో మేనేజర్ కి నగరి అఖిలపక్ష నాయకులు వినతిపత్రం నగరి చిత్తూర్ కి బస్సులు నడపాలని కోరుతూ పుత్తూరు ఆర్టిసి డిఎం కి అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గతంలో నగరి వేలూరు నగరి చిత్తూరు. నగరి బలిజ కండ్రిగ మరియు సత్యవేడు మంచి మదనపల్లి బస్సులు నగరి పైన నడుస్తుండేవి. కానీ ఒక సత్యవేడు బెంగళూరు బస్సు తప్పనిస్తే చిత్తూరుకు ఒక ఆర్టిసి బస్సు కూడా నడప పోవడం నగరి ప్రజల దౌర్భాగ్యం. నగరి ప్రజానీకం అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న బస్సులు నడపాలని ధ్యాస ఆలోచన ఎవరికీ లేదు. కానీ నగరి నియోజకవర్గాన్ని రెండుగా విభజించి మూడు మండలాలను చిత్తూరు లో కలపడానికి అధికారులు ప్రజాప్రతినిధులు ముందుంటారు జిల్లాలను విభజించిన తరువాత ఈ మూడు మండలాల ప్రజలు చిత్తూరుకు వెళ్లి రావటానికి కనీస రవాణా సౌకర్యం కల్పించాలని ఆలోచన ఎవరికి రాలేదా అని అడుగుతున్నా అంటే నగరి ప్రజలు ఇబ్బందులు వాళ్ల సమస్యలు మీకు తెలియడం లేదా అని మేము అడుగుతున్నాం. అందుకే నగరి అఖిలపక్ష ఆధ్వర్యంలో పుత్తూరు,డిఎం ని కలిసి గతంలో నడిపిన బస్సులను నగరి చిత్తూరుకు నడపాలని కోరడం జరిగింది ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు దీని పైన దృష్టి పెట్టి నగరి చిత్తూరు బస్సులో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ పుత్తూరు డిపో మేనేజర్ మాట్లాడుతూ మీ నగరి ప్రజల సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని ప్రభుత్వం వారు నిర్ణయం తీసుకుంటే ఆ విధంగా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పీసీసీ ప్రధాన కార్యదర్శి కామటం వెంకట నరసింహులు, ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్తూరు శివశంకర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి, పార్టీకి సోనియా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, పేదల సంక్షేమానికి ఆమె నిరంతరం కృషి చేస్తున్నారని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని ఉద్ఘాటించారు. సోనియా గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్‌టి విభాగం అధ్య క్షులు అధ్యక్షులు జ్యోతిశ్వర నాయక్ తిరుపతి జిల్లా ఎన్ఎస్ యుఐ విభాగం అధ్య క్షులు శివ బాలాజీ తిరుపతి నగర కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి కృష్ణమూర్తి పిసిసి ఎస్సి విభాగం కన్వీనర్ బోయిన బాబు తిరుపతి జిల్లా ఎస్. విభాగం ఉపాధ్యక్షులు, పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ భారతీ రెడ్డి జన్మదిన వేడుకలు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యా కిరణ్ రేణిగుంటలోని అభయక్షేత్రంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో కలిసి కేక్ కట్ చేసారు. అందరికీ భోజనం ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో వడ్డించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిరుపేద ప్రజల సంక్షేమం కోసం తపించే జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచే భారతి రెడ్డి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో చిరకాలం ఉండాలని ఆమె ఆకాంక్షించారు.




## చెరువు దీపారాధనలో మిట్టపల్లి వాసులు

**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** బైరెడ్డిపల్లి మండలం మిట్టపల్లి గ్రామస్తులు మంగళవారం సాయంత్రం బైరెడ్డిపల్లి కట్టమీద గంగమ్మ గుడి వద్ద పూజలు నిర్వహించి,అనంతరం గంగమ్మ తల్లికి దీపారాధన చేయడం జరిగినది. చెరువు నిండిన నప్పుడు చుట్టుపక్కల గ్రామస్తులు ఈ విధంగా దీపారాధన చేయడం ఆనవాయితీగా వస్తున్న తంతు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి వంశస్థులు పాల్గొనడం ఆనవాయితీ.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం అధ్యక్షులు బైరెడ్డి కిషోర్ గౌడ్ తోబాటు తదితరులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలోమండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు మిట్టపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేద్దాం - మిన్నల్ రవి, డైరెక్టర్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో స్వర్గీయ యన్టీఆర్ చేతులు మీదుగా ప్రజలు ముందుకు వచ్చి గత నాలుగు దశాబ్దాల కాలంలో ప్రజల సేవలో ఎంతో క్రమశిక్షణ, నిబద్ధతతో ఉండే నారా చంద్రబాబునాయుడు నాయ కత్వంలో నారా లోకేష్ దిశానిర్దేశంలో బూత్ స్థాయి నుండి టిడిపిని బలోపేతం చేద్దాం అని రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ , రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పల్లా శ్రీనివాసరావు ఆదేశించినట్లు తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, నాగలాపురం మండలంలో బూత్ నెంబర్ 197, 199, 201, 203, 211, 229 ల పరిధిలో తెలుగుదేశం పార్టీ యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి పార్టీ పరిశీలకుడిగా తాను క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్ళడం జరిగిందని తెలిపారు. పైన పేర్కొన్న బూతులకు సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు/కార్యకర్తలతో పాటు కొంతమంది తటస్థులను కలిసి వివరాలు సేకరించడం జరిగింది. తమ పరిశీలనలో తెలిసిన లోటుపాట్లను, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సవివరంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, నాగలాపురం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్, ప్రధాన కార్యదర్శి పార్థిపన్, క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.కుమార్, యూనిట్ ఇన్‌ఛార్జి రుద్రయ్య, మండల నాయకులు చాంద్ బాషా, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఎగువవీధి శాఖ ఆధ్వర్యంలో తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్న బాబు ప్రారంభించారు. రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని మన ఖాతాదారులు,గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అగర్వాల్ కంటి వైద్య హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 80 మంది ఖాతాదారులకు తిరుపతి అగర్వాల్ మెడికల్ హాస్పిటల్ వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన చికిత్సపై సూచనలు ఇచ్చారు. పలు కంటి సమస్యలను గుర్తించి ఖాతాదారులకు తగిన జాగ్రత్తలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్.బాల నరసింహం, సిబ్బంది కలిసి శిబిరాన్ని విజయవంతం గా నిర్వహించారు.

## విశ్వంలో ఉచిత నవోదయ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** స్థానిక వరదరాజ నగర్ లోని విశ్వం విద్యా సంస్థలలో గురువారం ఉదయం 10:00 గంటలకు జవహర్ నవోదయ విద్యాలయ - 2026 పరీక్షకు సంబంధించి ఉచిత మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు విశ్వం విద్యాసంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. 6వ తరగతి ప్రవేశానికి జాతీయ స్థాయిలో డిసెంబర్ 13వ తేదీన నిర్వహించు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుంది తెలిపారు. ఈ నమూనా పరీక్ష ద్వారా విద్యార్థులు ప్రధాన పరీక్షకు సంసిద్ధం కావడంతో పాటు సబ్జెక్ట్ పరంగా లోపాలను సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నమూనా పరీక్షకు ఎలాంటి ప్రవేశ రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. పరీక్షకు హాజరయే విద్యార్థులు హాల్ టికెట్ (అడ్మిట్ కార్డ్) జిరాక్స్ కాపీని వెంట తీసుకురావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 8688888802, 9399976999 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, సభ్యులకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి, డైరెక్టర్ పగడాల మురళి స్టేట్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్స్ టి.డి. వరప్రసాద్ , తోట. వాసు దేవా లకు సన్మానం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కందాటి సురేష్ రెడ్డి, మాజీ నగర టిడిపిఅధ్యక్షులు విజయకుమార్ , జనసేన మధు రాయల్, రామచంద్రారెడ్డి జానకిరామ్ లలితమ్మ చల్ల పాతగుంటగిరి బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస** సూళ్లూరుపేట లయన్స్ క్లబ్ షార్ ఆధ్వర్యంలో మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను మనం గౌరవించి వారు కూడ మన లాంటి వారేనని వారికి కూడ మన తో పాటు సమాన అవకాశాలు, గౌరవం, సామాజిక భాధ్యత, సామా జిక భాగస్వామ్యం అవసరమని వారికి మనో ధైర్యాన్ని, మనాసిక ఉల్లాసాన్ని అంద జే యాలని కోరారు. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ వారు కొంత చేయూతను ఇచ్చిందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతే కాకుండ 60 మంది దివ్యాం గులకు చీరలు, దుప్పట్లు, లుంగీల, బోజనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆది శేషారెడ్డి, అప్పారావు, మదుసూధన్ రెడ్డి, హరీష్, ఈ కార్యక్రమానికి సహాయ సహాకారాలు అందించారు.

## విద్యార్థులకు ఉన్నతమైన విద్యాబోధన చేయాలి

### - కోర్స్ డరెక్టర్ భాస్కర్ బాబు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అన్ని తరగతి గదిలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించాలని కోర్స్ డైరెక్టర్ భాస్కర్ బాబు కోరారు. చంద్రగిరి మండలం, చంద్రగిరి లోని పద్మావతి ఉన్నత పాఠశాలలో టెక్నో టూల్ అనే కార్య క్రమంలో భాగంగా డివిజనల్ స్థాయి పరిశీలనకు 8, 9 డిసెంబర్ తేదీలలో రెండు రోజుల శిక్షణ అభ్యాసం ముగిసింది. ఈ శిక్షణలో ఎర్రవారిపాలెం, పాకాల, చిన్న గొట్టిగలం, చంద్రగిరి మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కోర్స్ డైరెక్టర్ గా శ్రీ కె. భాస్కర్ బాబు శిక్షణ కార్యాచరణను విజయవంతంగా నిర్వహించారు. చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్. లలిత కుమారి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణారెడ్డి గారు పాల్గొని ఉపాధ్యాయులకు పాఠశాలను సందర్శించి ఆన్లైన్ విధి విధానాలు పై సూచనలు అందించడం జరిగింది.




## స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ప్రజలు ఆందోళన పడద్దు : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ వ్యాధి నివారణ, చికిత్స చర్యలపై ఆరోగ్య శాఖ అధికారులతో మంగళవారం ఉదయం జూమ్ కాన్ఫిరె న్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్క్రబ్ టైఫస్ అనేది "చిగ్గర్ మైట్" అనే చిన్న పురుగు కాటు వల్ల కలిగే ఇన్ఫెక్షన్ అని తెలిపారు. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి ప్రాంతాలు, పశువుల కాటిల్లు వంటి చోట్ల ఎక్కువగా వ్యాపిస్తుందని, కాటు వేసిన చోట నల్ల మచ్చ ఏర్పడడంతో పాటు తీవ్రమైన జ్వరం వస్తుందని వివరించారు. ఐదు రోజులకు మించి జ్వరం, శరీరంపై నల్ల మచ్చ లేదా స్కార్, తలనొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో అనుమానిత కేసులు నమోదు అయిన వెంటనే రాపిడ్ రెస్పాన్స్ టీమ్ స్పందించాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ టెస్ట్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని, అనుమానిత కేసుల బ్లడ్ శాంపిల్స్ సేకరించి నిశ్చిత నిర్ధారణ పరీక్షల కోసం సిమ్స్ లేదా రుయా ఆసుపత్రులకు పంపించాలని ఆదేశించారు. అలాగే సిమ్స్, రుయా ఆసుపత్రుల మైక్రో బయాలజీ విభాగాలు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించుకొని పరీక్షలను వేగవంతం చేసి జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యాప్తి నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్, డాక్టర్ ఆనంద్, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, జిల్లా సర్వైలెన్స్ అధికారి డాక్టర్ జితేంద్ర, మైక్రో బయాలజీ ల్యాబ్ హెచ్ఓడీలు, రాపిడ్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, జిల్లా ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించండి

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం..



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాలలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మౌర్య ను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం కలసి వినతిపత్రం సమర్పించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ను కోడూరు బాలసుబ్రమణ్యం తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, టిడిపి బీసీ సెల్ నేతలు బీజే కృష్ణ యాదవ్ ఆనంద్ బాలాజీ, హేమ గోపి లు కలిసి విన్నవించారు. అనంతరం డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో డ్రైనేజీ కాలువలు సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని లక్ష్మీపురం కాలనీలో రెండో కనెక్టివిటీ రూటులేని అంశంపై చర్చించమన్నారు. లక్ష్మీపురం రా ప్రాంతంలో ఒకే ఒక రహదారి ఉండటంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏదైనా అగ్ని ప్రమాదము లేదా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు బయటికి రావడానికి ప్రత్యామ్ న్యాయం మార్గం లేకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వెంటనే రెండో రహదారి కనెక్టివిటీ ఏర్పాటుకు చెరువులు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించే దిశగా చొరవ చూపుతామని హామీ ఇచ్చారు.

## గ్రామీణ రహదారుల అభివృద్ధే ప్రధాన ధ్యేయం-ఎమ్మెల్యే థామస్




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రామీణ రహదారులను అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. మంగళవారం మండలంలోని బొమ్మన్ దొడ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను అభివృద్ధిపరిచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నదే ప్రభుత్వం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. అనంతరం నక్లాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో తహసిల్దారు బాబు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, గంటవారిపల్లి టిడిపి యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు రాజశేఖర్ వర్మ, వెంకటరమణారెడ్డి, మనోహర్ నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలకు మరిన్ని రైళ్లు నడపాలి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్ న్యూస్:** పుణ్యక్షేత్రమైన తిరుపతి నుంచి దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు మరిన్ని రైళ్లను నేరుగా నడపాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతి – సాయినగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్ రైల్ ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వర్చువల్ గా మంగవవారం ఉదయం ప్రారంభించారు. తిరుపతి స్టేషన్లో సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి – సాయినగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్ వారంలో ఒక రోజు మాత్రమే అందుబాటులో ఉండగా ఇక నుంచి వారంలో రెండు రోజులు భక్తులకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సాయిబాబా భక్తులు తిరుగు ప్రయాణం కు అనుగుణంగా టైం మార్చినట్లు ఆయన చెప్పారు. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తిరుపతి నుంచి నేరుగా రైలు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్ , స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య పాల్గొన్నారు.



# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ 8ఎర్రచందనం దుంగలు

## - ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు... కారు స్వాధీనం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** మామండూరు వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో ఎనిమిది ఎర్రచందనం దుంగలను పట్టుబడగా, వాటిని రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి, కారును టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో. ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి వినోద్ కుమార్, ఎఆర్ఎస్ఐ ఎన్.ఈశ్వరరెడ్డి టీమ్ సోమవారం నుంచి మామండూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. మంగళవారం ఉదయం రైల్వే కోడూరు-రేణిగుంట రోడ్డులో ప్రకృతి బాట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఉదయం 7 గంటల సమయంలో వేగంగా వచ్చిన ఒక కారు టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి కొద్ది దూరంలో ఆపేశారు. అనుమానం వచ్చిన టాస్క్ ఫోర్సు సిబ్బంది కారును సమీపించారు. దీంతో కారులోని ఇద్దరు వ్యక్తులు పారిపోడానికి ప్రయత్నించారు. వెంబడించిన సిబ్బంది వారిని పట్టుకోగలిగారు. కారులో తనిఖీ చేయగా అందులో 8ఎర్రచందనం దుంగలు కనిపించాయి. దీంతో స్మగ్లర్లను అరెస్టు చేసి, దుంగలు, కారుతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాసరెడ్డి, ఎసిఎఫ్ జె.శ్రీనివాస్ వారిని విచారించారు. ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## అంతర్రాష్ట్ర అండర్ 17 ఫుట్ బాల్ పోటీలకు
# ఎంపికైన హీరోల్డ్ క్రిస్టి మనోహర్

**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** అంతర్ రాష్ట్ర అండర్ 17 ఫుట్ బాల్ బాయ్స్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొనేందుకు హీరోల్డ్ క్రిష్టి మనోహర్ ఎంపికయ్యారు.పల్నాడు జిల్లా నరసారావు పేట లో మూడు రోజులు జరిగిన అండర్ 17 ఫుట్ బాల్ బాయ్స్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ఇందుకూరు హీరోల్డ్ క్రిస్టీ మనోహర్ అంతర్రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు.నాయుడుపేట పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాల లో ఫస్ట్ ఇయర్ ఎంపీసీ చదువుతున్న విద్యార్థి హీరోల్డ్ క్రిస్టీ మనోహర్ అండర్ 17 ఫుట్బాల్ బాయ్స్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపి కావడంతో కోచ్ షేక్ గౌస్ బాషా,అసిస్టెంట్ కోచ్ నాని, విక్రమ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జె విజయ బాబు రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.2026 జనవరి 11వ తేదీ హర్యానాలోని పానిపట్టులో జరగనున్న అంతర్రాష్ట్ర అండర్ 17 ఫుట్బాల్ పోటీల్లో తమక్రీడాకారుడు ఇందుకూరు హీరోల్డ్ క్రిస్టియన్ మనోహర్ పాల్గొంటారని కోచ్ షేక్ గౌస్ బాషా తెలియజేశారు.



## పిల్లమేడు అటవీ ప్రాంతంలో కోడిపందెం రాయుళ్ల అరెస్టు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పిల్లమేడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో జోరుగా కోడి పందేలు ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు బుచ్చినాయుడు కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య తెలిపారు.రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వారి నుంచి రెండు పందెం కోళ్ళు, చరవాణులు, 10700 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.



## వేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి - కమిషనర్

**పలమనేరు మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో గల కురపల్లి నందుగల హౌసింగ్ లేఅవుట్ నందు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ, ఇంచార్జ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి తో కలసి హౌసింగ్ లబ్ధిదారులు సెక్రటరీలు మెప్మా సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి యొక్క ఇంటిని తనిఖీ చేసి పనుల పురోగతిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క సెక్రటరీ ప్రతి ఒక్క లబ్ధిదారునితో మాట్లాడి ఇంటికి మేస్త్రీలను కేటాయిస్తూ మరింత వేగంగా గ ృహ నిర్మాణాలను పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుక సిమెంట్, ఇతర గ ృహ సామాగ్రి సకాలంలో వారికి అందేటట్లు చేసి సాధ్యమైనంత వేగంగా గ ృహ నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా తెలిపారు. హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు బిల్లులను ఆన్లైన్ నందు నమోదు చేసి గ ృహ లబ్ధిదారులకు సకాలంలో బిల్లులో చెల్లింపులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి ఆర్ డి ఎ వారి సౌజన్యంతో అందించినటువంటి ఈ సైకిల్ ట్రయల్ రన్ ను కమిషనర్ వారి ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం నందు అందరూ ఉద్యోగస్తులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ఈ సైకిల్ లను ప్రోత్సహించాలని తద్వారా కాలుష్యాన్ని నివారిస్తూ తక్కువ ఖర్చుతో ఇంధనం పొదుపు చేస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, డి వై ఈ ఈ సురేష్ బాబు, మెప్మా సీఎం ఎం బాబా, వార్డు సెక్రటరీలు, సీఈవోలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేదలకు వరం :ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంలు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించి 63మంది లబ్దిదారులకు రూ 43లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఏడాది కాలంలో రూ 3.40కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు అందించడం జరిగిందన్నారు. ఆరోగ్య కారణాలతో ఆర్థికంగా నష్టపోయిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. మంచి నాయకుడు రాష్ట్రంలో ఉంటే ఎంత అభివ ృద్ధి చెందుతుందో, పేదవాడు ఎంత సహాయం పొందుతారో ప్రజలంతా ఆలోచించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేదలకు అందాల్సిన పథకాలను దూరం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసి చైర్మన్ లు ఉయ్యాల ప్రవీణ్, ఆకుతోట రమేష్ము నిసిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఓజిలి మండల విజయ్ కుమార్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, కందల క ృష?రెడ్డి, అశోక్ రెడ్డి, కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య,సొసైటీ మైలారి రాజశేఖర్, చక్రపాణి, ముత్యాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తేదేపా సీనియర్ నాయకులు కొండూరు ఈశ్వర్ రాజు , తెదేపా యువ నాయకులు కార్తిక్ రాజు,పాల్గొన్నారు.





## మేలుమాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం ముగింపు

పలమనేరు మేజర్ న్యూస్: గంగవరం మండలంలోని మేలుమాయి గ్రామంలో మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గత వారం రోజులుగా వీరు అందరూ కలసి గ్రామంలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.






## చంద్రన్న బీమా పంపిణీ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నూలకుంట గ్రామానికి చెందిన లక్ష్మీకి చంద్రన్న బీమా కింద రూ.5 లక్షలను మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్ కుమార్ , కుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ , జె కే సంతోష్ , క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు భద్రత కల్పించాలి

**గూడూరు మేజర్ న్యూస్:** వీధి వ్యాపారులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శశి కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణం లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద వీధి వ్యాపారులకు అవగాహన కల్పించి కర పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో



వందలాది మంది వీధి వ్యాపారులు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికీ వారికి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు అందచేయలేదు. భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వీధి వ్యాపారుల రక్షణ మరియు క్రమబద్ధీకరణ చట్టంపై ఈ నెల 15వ తేదీన తిరుపతి నగరంలో వీధి వ్యాపారులకు సంబంధించిన చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో గూడూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వీధి వ్యాపారులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. చట్టంతోపాటు వీధి వ్యాపారుల బాధ్యతలు నిబంధనలపై కూడా ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఎఐటి యుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, నాగేంద్ర, మీరా భాయ్, పుల్లయ్య, చాన్ భాషా , చిన్ని, పద్మమ్మ, మాతమ్మ, పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రత్యేక చొరవ

**కేవీబీపురం మేజర్న్యూస్:** విద్యార్థుల రైటింగ్ తీరును మెరుగు పరిచేందుకు కేవీబీపురం జడ్పీ



ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యార్థుల రోజు వారి తరగ తుల్లో భాగంగానే ప్రత్యేకంగా ఇంగ్లీష్ రైటింగ్ డెవలప్మెంట్ తరగతులు నిర్వహి స్తున్నారు. ఈ తరగతుల్లో ఆరోతరగతి నుండి పదోతరగతి వరకు ఇంగ్లీష్ అక్షరా లను మెరుగుపరిచే విధంగా ప్రతీ అక్షరానికి ఒక ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.ఇం దుకు కావాల్సిన నోటుపుస్తకాలను సైతం సమకూర్చారు. శిక్షణలో విద్యార్థులు నాపుణ్యం సాధిస్తే ఉన్నత భవిషత్తులో చాలా ఉపయోగకరంగా మారుతుందన్నారు. అంతే కాకుండా పాఠశాల తరగతి గధుల్లో దేశ నాయకులు, పలు ఖండాలా మ్యాపులు, పలు దేశాల ముఖ్య విశేషాలతో కూడిన చిత్రపఠాలను అమర్చి విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేందుకు కృషి చేస్తున్నారు.

## హెల్మెట్ తప్పనిసరి ప్రాణం అమూల్యం: డీఎస్పీ

**సత్యవేడు మేజర్న్యూస్:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని శ్రీసిటీ డీఎస్పీ బీవీ శ్రీనివాసులు సూచించారు. పెరుగు తున్న రోడ్డు ప్రమాదాలు,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పో వడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ప్రాణాలను



రక్షించే కవచమని, దానిని ఒక అభిరుచి కాకుండా బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వాహనం నడపడం ఒక హక్కు అయితే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఒక బాధ్యత అన్నారు.దీనికి తోడు వాహనదారులు లైసెన్స్,ఆర్ సి,ఇన్సూరెన్స్,పియూసి పత్రాలు కలిగి ఉండటం,ఎక్కువ మంది ద్విచక్రవాహనంపై ప్రయాణించకపోవడం వంటి నియమాల్ని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీసులు చేస్తున్న చర్యలను అందరూ అర్థంచేసుకుని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రియాంక, ఎస్ఐ అరుణ్కుమార్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన పెంచేలా పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో తేజశ్రీ విజయం సాధించడం కుప్పానికి గర్వకారణం

**కుప్పం, మేజర్న్యూస్:** యోగ పోటీలలో రాష్ట్ర విజేతగా నిలిచిన కుప్పం బాలిక తేజశ్రీ ని



కడపిడి వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ ముని రత్నంలు నగదు పుర స్కారంతో సత్కరిం చారు. ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ను బాపట్ల పట్టణం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది.ఇందులో భాగంగా జరిగిన అండర్ 14 యోగ పోటీలలో బాలికల విభాగం తరపున చిత్తూరు జిల్లా నుండి కుప్పం పట్టణానికి చెందిన తేజశ్రీ పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన తేజశ్రీ స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మంగళవారం నాడు కడ పిడి వికాస్ మరమ్మత్ చిన్నారిని నగదు పురస్కారంతో సత్కరించారు. ప్రభుత్వం తరపున కడ నిధులలో ఇచ్చిన నగదు పురస్కార చెక్కును ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న చిన్నారి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో విజయం సాధించడం కుప్పం నియోజకవర్గానికే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లిదండ్రులు శ్యామల, కృష్ణంరాజు, తదేకం సభ్యులు పాల్గొన్నారు.

## కాలువలు, రోడ్లపై నిర్మించిన అక్రమ నిర్మాణాలు తొలగించండి : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** తిరుపతి నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజి కాలువలు, రోడ్లపై నిర్మించిన నిర్మాణాలను, మెట్లను తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో ప్రజల నుండి వచ్చిన పిర్యాదుల మేరకు మంగళవారం ఉదయం లక్ష్మీపురం, జయనగర్, మునిసిపల్ ప్రైమరీ స్కూల్ తదితర ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ పలు చోట్ల డ్రైనేజి కాలువలు, రోడ్లపై ర్యాంపులు (మెట్లు) ఏర్పాటు చేయడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త, మురుగునీరు ఆగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్కూల్ పై వాలిన చెట్టు కొమ్మలను తొలగించాలని ఉద్యానవన శాఖాధికారికి సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ లు రాజు, లలిత, శిల్ప, ఏసిపి లు మధు, పార్వతిప్రియ, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



## అనధికారిక లే అవుట్లును క్రమబద్ధీకరించుకోండి

**పుంగనూరు, మేజర్న్యూస్:** పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పి కెయంయుడిఎ చైర్మన్ బి ఆర్ సురేష్ బాబు అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన జి.ఓ.యం.యస్. నెం. 134, తేదీ. 26-07-2025 ద్వారా పికెయంయుడిఎ



పరిధిలోని మునిసిపాలిటీలు, నగర పంచాయితీలు , గ్రామ పంచాయితీలలో 30-06-2025 ముందు వేసిన అనధికార లే-అవుట్ల (నాన్ లే-అవుట్ల) లోని ప్లాట్లు నిర్ణీత అపరాధ రుసుము. 7% ఓపెన్ స్పేస్ ఖరీదు చెల్లించి క్రమబద్ధీకరించు కోవచ్చు అన్నారు.23.01.2026 లోపుదరఖాస్తు చేయని అనధికార లే-అవుట్ల భవిష్యత్తులో ఏ విధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని, ఆ లేవుట్ల స్థలమునందు భవిష్యత్తు లో అనధికారముగా నిర్మాణములు మొదలు పెట్టినచో చట్టపరమైన చర్యల ద్వారా కూల్చివేయ బడుతాయన్నారు. క్రమబద్ధీకరణ చేసుకోని అన్ని లే-అవుట్ ప్లాట్ల వివరములను అమ్మకము, కొనుగోలు వీలు లేకుండా అన్ని సబ్ రిజిస్ట్రారు కార్యాలయములలో నిషేదిత భూముల రిజిష్టరు నందు నమోదు చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మాధవరెడ్డి సీనియర్ నాయకులు సివిరెడ్డి, పోలీస్ గిరి, సుహేల్ భాష మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కుప్పంలో రోడ్ల నిర్మాణానికి రూ.30.34 కోట్ల మంజూరు

**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం నియోజకవర్గ పరిధిలోని 4 మండలాల్లో పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. నియోజకవర్గంలో 58.77 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేయనుంది. 39పనులకు గాను ప్రభుత్వం 30.34 కోట్లు మంజూరు చేసింది. కుప్పంలో 18 రోడ్లకు రూ. 13.64 కోట్లు, గుడిపల్లిలో 9 రోడ్లకు 4.50 కోట్లు, శాంతిపురంలో 5 రోడ్లకు 7.51 కోట్లు, రామకుప్పంలో 7 రోడ్లకు రూ.4.69 కోట్లు వచ్చాయి.



## ఇన్ సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిటిషన్లు వేయాలని కోరుతూ కార్యాచరణ చెప్పడం జరిగిందని, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అందరూ రెండు సంవత్సరాలలోపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) తప్పని సరిగా పాస్ కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు వెలువరచిన సంగతి తెలిసినదేనని, అయితే సదరు తీర్పు ప్రాస్పెక్టివ్గా కాకుండా రేట్రాస్పెక్టివ్గా వర్తించే విధంగా యున్నందున 2011కు ముందు రిక్రూట్ అయిన వారికి కూడా వర్తిస్తున్న కారణంగా మన రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయులు టెట్ పరీక్ష పాస్ కావలసి వస్తుందని అంచన, దీనిపట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని చేసిన యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు విద్యాశాఖా మంత్రి కూడా రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయనున్నట్లు ప్రకటించారు. కాని, ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని,కాబట్టి, సుప్రీం కోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేగవంతం చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయడం లేదా విద్యాహక్కు చట్టంలో తగు మార్పులు చేయవలసి ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కావున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సర్వీసులో ఉన్న న్యాయం చేయాలని చిత్తూరు డివిజన్ ఆర్డీవో శ్రీనివాసులు కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందిని,ఈ కార్యాచరణలో భాగంగా ఆర్డీవో శ్రీనివాసులు మెమోరాండం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి జివి రమణ, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణిగండన్, జిల్లా సహాధ్యక్షులు రెడ్డప్ప నాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా,జిల్లా కార్యదర్శులు ఏకాంబరం, పార్థసారథి,సరిత, పంటపల్లి సురేష్ గణేష్ కుమార్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సర్దార్,సురేష్ బాబు, దేవరాజులు, బాపూజీ మునికృష్ణ, భాను ప్రకాష్, వాసుదేవ పెళ్ళై, సారథి, రవీంద్ర, లీలావతి,, శ్రీదేవి, ఇన్ సర్వీస్ నాయక్, బాలయ్య, వెంకటరత్నం, ఎల్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## పరిశ్రమలలో స్థానికులకు అవకాశం కల్పించాలి

### ఏపీఐఐ డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్

**కుప్పం,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం రావడంతో పరిశ్రమలు కుప్పానికి క్యూ కడుతున్నాయని రాష్ట్ర ఏపీఐఐ డైరెక్టర్ మల్లానూరు ప్రేమ కుమార్ చెప్పారు. ఇప్పటికే అనేక పరిశ్రమలు వచ్చాయని ఇందులో 23వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తుండటంలో మరెన్నో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ పరిశ్రమలలో స్థానిక యువత కే అధిక సంఖ్యలో ఉద్యోగాలు కల్పించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ కు మంగళవారం కలిసి వినతి చేసినట్లు చెప్పారు. అదే విధంగా కుప్పంలో ఏర్పాటు అవుతున్న వివిధ ఇండస్ట్రీస్ లలో లభించే వివిద రకాల ఉద్యోగాలపై, అవగాహన తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. పరిశ్రమలలో మౌలిక సదుపాయాలు అయిన డ్రైనేజీలు, త్రాగు నీరు, గ్రీనరీ ఏర్పాటు పై కడ డైరెక్టర్‌తో చర్చించినట్టు చెప్పారు.తమ శాఖ ఏపీఐఐసి నుంచి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా సమకూరుస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ వారి చొరవ తోనే పరిశ్రమలు కుప్పానికి అభివృద్ధి క్షోభ కలిగినట్లు ఆయన చెప్పారు.ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి,నారా లోకేష్ లకు ప్రేమ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమకుమార్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్‌లు అన్నారు.కుప్పం మండల పరిధిలోని నూలకుంట పంచాయతీలో మంగళవారం పంచాయతీ సమన్వయ కమిటీ సమావేశంను నిర్వహించారు. వారు మాట్లాడుతూ వారి వారి వ్యక్తిగత స్వార్థాలకు పార్టీలో గ్రూపులు చేయాలని చూస్తే సహించేది లేదని,పార్టీ కి నష్టం కలిగించే పనులు ఎవరూ చేయకూడదని,అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.పార్టీ పైన కానీ ,మన పైన కానీ తప్పుడు కథనాలు సృష్టించే ప్రతిపక్ష పార్టీల నాయకుల దుశ్చర్యలను తిప్పికొట్టే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ మధ్య కొంత మంది పొద్దెరుగని కొత్త నాయకులు తిరుగుతూ ఇన్ని నిధులు ఖర్చు చేశారా ఎక్కడ చేశారని అవగహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, తాము చేసిన అభివృద్ధి వివరాలు అంకెలతో సహా చెప్పే దమ్ము ,ధైర్యం ఉంది కాబట్టే కాలర్ ఎగురవేసి చెపుతున్నామన్నారు.అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారని అలాంటి వారికి రాబోవ స్థానిక ఎన్నికలలో అందరూ కలిసి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** మద్యంతాగి వాహనాలు నడిపతే ఎవరినైనా ఉపేక్షించమని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు హెచ్చరికలు చేశారు. నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మధ్యాహ్నం సీఐ బాబితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు విద్యార్థులకు తరలిస్తున్న క్రమంలో పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద స్థానికులపై దూసుకు రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్ఐ ఆదిలక్ష్మి హుటాహుటీన స్పందించి బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా 289 పాయింట్లు అధిక మద్యం సేవించి ఉన్నట్లు చూపించినట్లు డీఎస్పీ వెల్లడించారు. విద్యార్థులను ఎక్కించుకుని హైవే మీదకు వెళ్లి ఉంటే పెనుప్రమాదం సంభవించి ఉండేదన్నారు. దీంతో శ్రీ చైతన్య బస్సుకు సంబంధించిన డ్రైవర్ హుమాయున్‌తో పాటు బస్సు ఇన్‌చార్జ్ తనియాలి సుధీర్‌లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా పోలీస్ డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలలకు సంబంధించి స్కూల్, కళాశాలల బస్సులను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తరహాగా నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బస్సు డ్రైవర్, ఇన్‌చార్జ్ , యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ముఖ్యంగా రోడ్డు బద్రతా చర్యల్లో భాగంగా డివిజన్ పరిధిలోని నేషనల్, స్టేట్ హైవే అధికారులతో కలిసి పలు ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి అక్కడ చేపట్టాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహన దారులు ఈ నెల 15వ తేదీ నుంచి ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుంటే పెట్రోల్ బంకులలో పెట్రోల్ పట్టరాదని ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని డీఎస్పీ సూచించారు.



## ఘనంగా వై.యస్.భారతి జన్మదినం వేడుకలు

### నిరుపేదలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ ,ఆటో కార్మికులకు యూనిఫాంలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి జన్మదినం వేడుకలను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైకాపాశ్రేణులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.అనంతరం రోడ్డు పక్కన నివసిస్తున్న నిరుపేదలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఆటో కార్మికులకు యూని ఫాములు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష, కోగిలి సుబ్రమణ్యం, ఉత్తరాజీ శరవణ కుమార్, కుమార్,శ్రీవారి సురేష్, పఠాన్ ఫరీద్, బుల్లెట్ జయ శ్యామ్ రాయల్, సాగిరాబి, పసల సుమతమ్మ, కొల్లూరు హరి నాయుడు, మునికృష్ణారెడ్డి, నాగరాజ్, పూడి రవికుమార్, జూమ్లేష, మొదుముడి రవి,బాబు, అస్లాం, పెరుమాళ్ చౌదరి, నారాయణ, బాలిశెట్టి శేఖర్, జీవీకే రెడ్డి, షరీఫ్, ఫిరోజ్, సాదిక్, మహాదేవ, సాయి ,యుగంధర్, దినేష్, వాసు, సురేష్, యాకూబ్ పాల్గొన్నారు.



## హత్య కేసును చేధించిన పోలీసులు

### నలుగురు నిందితులు అరెస్టు రిమాండ్‌కు తరలింపు

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం లక్ష్మీపురంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ తమసిబ్బందితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.సిఐ కథనం మేరకు.వరదయ్యపాలెం సి ఎల్ఎన్ పల్లె మిట్ట హరిజనవాడలో గత నెల 30వ తేదీన గ్రామానికి చెందిన వంట మాస్టర్ హరి (33) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు హత్య చేసి పాడుబడిన ఇంట్లో పడేసి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి గ్రామంలో వచ్చి నివాసముంటున్న గౌతమ్, ప్రేమ్ కుమార్ అనే అన్నదమ్ములు ఇద్దరు హరితో స్నేహంగా ఉండేవారు. వీరిలో గౌతం స్థానికంగా ఏసీ పరిశ్రమలో పనిచేస్తుండగా, ప్రేమ్ కుమార్ జులాయిగా తిరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురు కలిసి మద్యం సేవిస్తూ గడిపేవారని తెలిసింది.ఈ క్రమంలో ఓసారి తాగిన మైకంలో జరిగిన చిన్నపాటి గొడవలో గౌతమ్, ప్రేమ్ కుమార్ కలిసి హరిపై దాడికి పాల్పడ్డారు.హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్ ను, నిందితుల దుస్తులను కాల్చి ఉబ్బలమడుగు సమీపంలోని నీటి కాలువలో పడేసి వెళ్లిపోయారు. మృతుడి భార్య దేవసేన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఉబ్బలమడుగు క్రాస్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న వీరిని అదుపులో తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయడంతో హత్యను తామే చేసినట్లు నేరం ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు.గౌతమ్, ప్రేమ్ కుమార్ లతోపాటు చెన్నై థౌసండ్ లైట్ ప్రాంతానికి చెందిన జాన్ పాల్ అలియాస్ జాన్(26), తమిళనాడు రాష్ట్రం లౌడేల్ కు చెందిన పెలిస్టియన్ అలియాస్ బెంజిన్(29)ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.వీరి నుంచి హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్, బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.



## రాళ్ళబూదుగూరు మండల కేంద్రంగా చేయాలని ఎమ్మెల్సీకు వినతి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరును త్వరగా మండల కేంద్రంగా ప్రకటించా లని కోరుతూ రాళ్ళబూదుగూరు పరిసరగ్రామస్థులు తూర్పు రాయలసీమ శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్‌ను కలసి వినతిపత్రాన్ని అందించారు. గ్రామస్తులు నారా చంద్రబాబు నాయుడు కుప్పంపర్యటనలో భాగంగా రాళ్ళబూదుగూరులో ప్రసంగి స్తూ రాళ్ళబూదుగూరును మన ప్రభుత్వం రాగానే మండల కేంద్రం చేస్తానని హామీ ఇచ్చారని కంచర్ల శ్రీకాంత్‌కు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు పంచాయతీ చెందిన పలువురు నాయకులు, పరిసర గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారంగాంధీపార్కు సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గాంధీపార్కు సమీపంలో అరటిబొదెలలో ఏర్పాటు చేసి ఉన్న అయ్యప్పస్వామి విగ్రహం వద్ద అన్నప్రసాదాలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వందలాదిమందిగా హాజరైన భక్తులకు భగవాన్ శ్రీ అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి, ఉపాధ్యక్షులు కనమర్లపూడి సుబ్రమణిలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులతో పాటు పేదలు సైతం అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. నాయుడుపేట పట్టణంలో భగవాన్ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు నాయకులు వెల్లడించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా నిర్వహించే అఖండకర్పూర జ్యోతి పూజోత్సవానికి సహకరిస్తున్న అధికారులు, నాయకులు, అధికారులకు అయ్యప్ప సేవాసంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు పసల కిషోర్ బాబు, రామేష్‌బాబు, జలదంకి వెంకటకృష్ణ రెడ్డి, పాపారెడ్డి చంద్ర రెడ్డి, చిట్టెటి అంకయ్య, జలంధర్, కందదనూరు సంజయ్ కుమార్, యాదపల్లి జనార్ధన్ యాదవ్, సాయిబాబు పాల్గొన్నారు.



